స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 సంచిక 98 | హైదరాబాద్ సోమవారం 16-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

రేలంగి గ్రామదేవాలయనిధిఆభరణాలుమాయం

కాజేల్లిగూడెం, ఏప్రిల్ 15

ఇక్కడికి 15 మైళ్ళ దూరాన ఉన్న రేలంగి గ్రామానికి సంబంధించిన హిందూ దేవాలయానికి మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కొరకు ఎత్తిన పోలీసులు వెదుకుతున్నారు.

ఆయన నిర్వహణలో ఉన్న దేవాలయము నిధులు 2 వేల వరకూ, మరికొన్ని దేవుని ఆభరణాలు కనిపించడంలేదు.

రేలంగి గ్రామము చాలాధనవంతులున్న గ్రామము. వడ్డీవ్యాపారస్తులు, భూస్వాములు ఇక్కడ ఉన్నారు. రేలంగి మరోగ్రామపు దేవాలయాలమీద ఈపరారీలోఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకుఅధికారాలున్నాయి.

భూముల అమ్మకం

మలక్ పేటలో దాదాపు 8కన్నర వేల గజాలు సర్వే నెం. లో దాదాపు 88 వేల గజాలు మరియు 8 వేల గజాల భూములు అమ్మకానికి ఉన్నవి. పైన భూములలో మూడు బాధితులు ఒక ఇల్లు ఉన్నవి. ఆఫీసులు, డైరీఫారం, కోళ్ళ కేంద్రం కోటలు మున్నగు వాటికి యీ భూములు అనువుగా ఉన్నాయి. వలయువారు ఎస్. ఎం. అన్వర్ ఖాన్, అన్వర్ మంజిల్, ఇంటి నెం. 16-9-750 పాత మలక్ పేట చిరునామాకు వచ్చి ఉదయం 7-10 గంటలు సాయంత్రం 3-5 గంటల మధ్య సంప్రదించగలరు.

101669

అలహాబాదునగరంలో పోలీసు కాల్పులు: 8 గురికి గాయాలు

రాజకీయాలకు దూరంగాపంచాయతుల నిర్వహణ

మిర్యాలగూడాలో ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఉద్బోధ

నల్గొండ, ఏప్రిల్ 15

పంచాయత్ రాజ్‌కు అధిక ప్రాధాన్యం కల్పించబడుతున్నందున స్థానిక స్వాయకత్వాన్ని అభివృద్ధిపరచి వారే గ్రామ సమస్యల్ని పరిష్కరించేట్లు గ్రామ పంచాయతి సభ్యులు కృషి చేయాలని ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మిర్యాలగూడాలో పంచాయత్ రాజ్ సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

పంచాయత్ రాజ్ నుండి రాజకీయాల్ని దూరీకరించాలనీ, గ్రామ అభ్యుదయానికై పన్నులు వసూలు చేస్తూ గ్రామ పంచాయతులు తమ ఆదాయాన్ని తామే సాధించుకోవాలనీ మంత్రి శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి స్వాగతం పలుకుతూ గ్రామ పంచాయతులు సమర్థవంతంగా పని చేస్తేతప్ప పంచాయత్ రాజ్ సఫలం కాదన్నారు. అవిద్య, అజ్ఞానం, దారిద్ర్యాల నిర్మూలనకు గ్రామ పంచాయతులు కృషి చేయాలని పంచాయత్ రాజ్ కమీషనర్ శ్రీ అనంతరామన్ ఉద్బోధించారు. వయోజనులలో చదువులోవాలన్న చైతన్యం కల్పించకుండా కేవలము వయోజన పాఠశాలల్ని తెరిచి లాభం లేదనికూడా ఆయన అన్నారు. గ్రామాభ్యుదయానికి సంబంధించిన పన్నుల సమస్యల్ని చర్చించేందుకు గ్రామ సభలు నిర్వహించబడాలని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ అల్లాయాఖాన్ కూడా ప్రసంగించారు.

మిర్యాలగూడా మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ డి. నరసింహారెడ్డి ధన్యవాదాలర్పించారు.

అర్జెంటీనాఅధ్యక్షుడుగా జోస్ మేరియా గిడో

1964 మే వరకూ కొనసాగేట్లు

సెనేటులో బిల్లు ఆమోదం

బ్యూనోస్ ఐర్స్, ఏప్రిల్ 15

అర్జెంటీనా అధ్యక్షుడు జోస్ మేరియా గిడోను 1964 మే 1 వరకు అధికారంలో ఉండడానికి అనుమతిస్తూ అర్జెంటీనా సెనేటు నిన్న ఒక బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు సోమవారం వాడు ప్రతినిధుల సభలో చర్చకు వస్తుంది.

1964 మే 1 వాడు కొత్త అధ్యక్షుడు అధికారానికి వచ్చేట్లుగా యీలోగా ఎన్నికలు జరిపించాల్సి ఉంటుందికూడా.

సెనేటులో ఈ బిల్లు చర్చకురాగా, అరుగురు గైర్ హాజరైనవారు. మిగిలిన 27 గురూ అనుకూలముగా ఓటు చేశారు.

.....

గ్రామదాన ఉద్యమానికి 4808 గ్రామాలు లభ్యం

ఆంధ్రప్రదేశ్‌కు ద్వితీయ స్థానం

మాంఘీర్, ఏప్రిల్ 16

ఆచార్య వినోబాభావే గ్రామదాన ఉద్యమానికి 1961 వరకు 4808 గ్రామములు లభించాయి. ఈ గ్రామాలలో 84,850 కుటుంబాలున్నవి. మొత్తం భూమి 5,79,259 ఎకరాలు.

రాష్ట్రవారి గ్రామదాన వివరాలు యీవిధంగా నున్నవి: ఒరిస్సా: 1,939, ఆంధ్ర: 589, మహారాష్ట్ర: 451, అస్సాం: 416, కేరళ: 408, మద్రాసు: 264, రాజస్థాన్: 284, మధ్యప్రదేశ్: 159, గుజరాత్: 148, బిహార్: 85, మైసూర్: 58, ఉత్తరప్రదేశ్: 57, పశ్చిమ బెంగాల్: 25, తూర్పు పంజాబు: 8.

నెహ్రూ బెంగ్లూర్ ప్రయాణం రద్దు

బెంగ్లూర్, ఏప్రిల్ 15

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ బెంగ్లూర్ ప్రయాణాన్ని రద్దుచేసుకున్నారు. డాక్టర్లు యింకా విశ్రాంతి తీసుకోవాలని సలహా యిచ్చినందున వారి నిర్ణయానికి వచ్చారు.

ఏప్రిల్ 20 నాడు శ్రీ నెహ్రూ యిచటికి వచ్చి అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం 22 వ వార్షిక సమావేశాన్ని, విశ్వేశ్వరయ్య పారిశ్రామిక ప్రదర్శనశాల భవనాన్ని ప్రారంభించవలసి యుండెను.

...—

ఫ్రెంచి మంత్రిమండలి రాజీనామా

నూతన ప్రధానిగా జార్జస్ పాంపిడో

ప్యారిస్, ఏప్రిల్ 15

ఫ్రెంచి ప్రధాని మైకెల్ డెబ్రె తన ప్రభుత్వం రాజీనామాను ప్రసిడెంట్ డీగాల్ కు నిన్న అందజేశాడు.

జనరల్ డీగాల్ నూతనప్రధానిగా జార్జస్ పాంపిడోను నియమించుతూ ఒక అధికార ప్రకటన చేశాడు.

పులితో పోరాడిన వీరుడు

బులంద్ షహర్, ఏప్రిల్ 15

ఇక్కడికి 25 మైళ్ల దూరములో గల నిజాంపూర్ లో మొన్న అరగంట ఘోరంగా పోరాడి ఒక యువకుడు పులిని చంపాడు. పులితో జరిపిన ఈ పోరులో యీతనికి గూడా గాయాలు కాకి ప్రస్తుతం సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పొలంలోపనిచేస్తున్న ఈతనిపై పులివచ్చి అకస్మాత్తుగా పడినదని తనవద్దగలబల్లెంతో ఈతను హోరా హోరీగా పోరాడి దానివతస్థలంలోపొడిచి చంపాడని చెప్పబడుతున్నది. ఈవీరుని ధైర్య సాహసాల పలువురు ప్రశంసించారు.

.....

డా॥ బి. రామకృష్ణరావు

లక్నో, ఏప్రిల్ 15

యు. పి. గవర్నరుగా రిటైరయిన డా॥ బి. రామకృష్ణరావు సకుటుంబముగా నిన్న లక్నోనుండి అలహాబాదు మీదుగా హైద్రాబాదుకు బయలు దేరారు. యు. పి. గవర్నరు పదవిని స్వీకరించనున్న శ్రీ విశ్వనాథదాస్ నేడు లక్నో చేరారు, ఆయన రేపు ఉదయం ప్రమాణ స్వీకారం చేస్తారు.

డా॥ రామకృష్ణరావు 16 వ తేది ఉదయం రైలులో హైద్రాబాదు చేర్తారు.

నగరంలో కొన్నిచోట్ల కర్ఫ్యూ విధింపు

రాళ్ళు రువ్వుటవల్ల 6 గురు పోలీసులు ఒక మేజిస్ట్రేటుతోపాటు 25 గురికి గాయాలు

అలహాబాదు, ఏప్రిల్ 15

గతరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత నగర కొత్వాలీ ముందు గుమిగూడి రాళ్ళు ఇటుకలతో దాడి ప్రారంభించిన 8 వేల మంది జనసమూహంమీద పోలీసులు కాల్పులు జరుపగా 8 గురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగురు ప్రమాద పరిస్థితిలో నున్నారు.

పోలీసు కాల్పుల అనంతరం నగరంలో అల్లరులు జరిగిన ప్రాంతాలందు నేడు కర్ఫ్యూ విధించబడింది. గత రాత్రి 144వ సెక్షను అమలు పరచినా లాభంలేకపోయినందున కర్ఫ్యూ విధించాల్సివచ్చింది. ఈ రోజు సాయంత్రం 6 గంటల నుండి రేపు ఉదయం 6 గంటలవరకు యిది అమలులో ఉంటుంది.

144 వ సెక్షను ఉత్తర్వును ఉల్లంఘించినందుకు 48 మంది అరెస్టు చేయబడ్డారు.

మూకలదాడివల్ల ఆరుగురు పోలీసు అధికార్లు ఒక మెజిస్ట్రేటుతో సహా 25 మంది గాయపడినారని అధికారిక్యా ప్రకటించబడింది. నగర కొత్వాలీ వెలుపల నిలిచిఉన్న రెండు పోలీసు శకటాలకు జనం నిప్పంటించారు ఒక టెలిఫోన్ జంక్షన్ [illegible]

ఈ సంఘటన అనంతరం నగరంలో 144 వ సెక్షన్ అమలు పరచబడింది. కొత్వాలీ ప్రాంతంలో సాయుధ పోలీసులు గస్తీఉన్నారు. పోలీసు ఉన్నతాధికారులు నగరంలో శాంతిభద్రతల పరిపోషణకై పథకాలు ఆలోచిస్తున్నారు.

నిన్న రైలులో ఒక వ్యక్తిని తీవ్రముగా కొట్టగా ఆతడు చనిపోయాడనీ ఆవ్యక్తిశవాన్ని అప్పగించాలనీ కోరుతూ జనం రాత్రి 9 గంటలకు నగర కొత్వాలిముందు గుమిగూడడం ప్రారంభించారు. వారు క్రమముగా పథ్వంస కృత్యాలకు పూనుకొన్నారు.

ఈలోగా పోలీసు దళాలు రప్పించబడ్డాయి. జనముకూడా 8 వేల వరకూ పెరిగి దాడి ప్రారంభించారు. బాష్పవాయు ప్రయోగముకూడా నిష్ఫలమైంది. విస్మృట లాఠీఛార్జి జరిపినప్పటికీ జనము చెదరలేదు చివరకు పోలీసులు కాల్పులు జరిపారు.

—

దేశమంతటా గిడ్డంగుల సప్తాహం

కేంద్ర ఆహార మంత్రి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

దేశమంతటా 400 కేంద్ర గిడ్డంగులు, 14 రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషనులు రేపటినుండి గిడ్డంగుల సప్తాహము జరుపుతాయి.

ఈ సప్తాహమును పురస్కరించుకుని కేంద్ర ఆహార [illegible] శ్రీ ఎస్. కె. పాటిల్ ఒక సందేశమిస్తూ "ఆహార ధాన్యోత్పత్తిలో స్వయం పోషకత్వాన్ని సాధించవలసిన యీ తరుణంలో శాస్త్రీయ పద్ధతిన నిర్మింపబడిన గిడ్డంగుల అవసరమెంతైనా యుంది. అధికోత్పత్తి వలనే ధాన్యమును భద్రపరచుట గూడ ముఖ్యమే. రైతుకు వరపతి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరము కూడ వుంది" అన్నారు.

గిడ్డంగుల పథకం దేశంలో క్రమముగా అమలుజరుగుచున్నందుకు మంత్రి సంతోషాన్ని ప్రకటిస్తూ గిడ్డంగుల కార్మికులనుఅభినందించారు.

కేంద్ర గిడ్డంగులలో యిపుడు 1.21 లక్షల టన్నుల ధాన్యం నిలువ చేయవచ్చు. మూడవ ప్రణాళికలో ఉద్దేశించిన 61 గిడ్డంగులకుగాను 20 యిదివరకే నిర్మించబడినవి 1962-63 లో మరో 17 నిర్మించబడును. ...—

విజయవాడ ఉపయెన్నిక పోలింగ్ పూర్తి

నేడే ఓట్ల లెక్కింపు

విజయవాడ, ఏప్రిల్ 15

విజయవాడ దక్షిణ నియోజకవర్గం ఉపయెన్నిక పోలింగ్ నేడు జరిగింది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మృతివల్ల ఆంధ్రప్రదేశ్ శాసనసభకు యేర్పడిన యీ ఉపయెన్నికలో ముగ్గురు పోటీ చేశారు

ఉపయెన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ కాట్రగడ్డ రాజగోపాల్ రావు శ్రీ కాళేశ్వరరావుతో పోటీ చేసి 1,554 ఓట్ల తేడాతో నెగ్గిపోయి యుండిరి. ప్రస్తుతము కాంగ్రెసు అభ్యర్థిగా డా॥ చలపతిరావు పోటీచేశారు వీరు కాక శ్రీ వెంకట అప్పారావుగారు ఇండిపెండెంటు గూడ రంగంలో నున్నాడు.

ఉదయం పోలింగ్ చురుకుగా సాగింది. మధ్యాహ్నం నుండి అన్ని బూతులలోను చాలా మందకొడిగా పోల్ సాగింది.

ఈ నియోజకవర్గంలో నున్న 80 వేల ఓటర్లలో దాదాపు 65 శాతం ఓటర్లు నేడుపోలింగులోపాల్గొన్నారు ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది

...—

శాంతినికేతన్‌లో రవీంద్ర ఉత్సవాలు సమాప్తి

శాంతినికేతన్, ఏప్రిల్ 15

శాంతినికేతనులో ఒక సంవత్సరం పాటు జరిగిన రవీంద్రనాథ్ టాగూరు శత జయంతి ఉత్సవాలు నిన్నటితో ముగిసినవి.

రఘునాథపల్లి శిక్షణ కేంద్రానికి దాదాపు 3 వేలు

వరంగల్ పరిషత్తు స్థాయీ సంఘంచే మంజూరు

వరంగల్, ఏప్రిల్ 15

వరంగల్ జిల్లా పరిషత్తు సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘం గత వారం సమావేశమైనపుడు రఘునాథపల్లి శిక్షణ-ఉత్పత్తి కేంద్రం స్టేషనరీ, ముడిపదార్థాలు, పనిముట్లు కొనేందుకై రు. 2,988 మంజూరు చేసింది

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ఘనపూర్, కమలాపూర్, పర్కాల్ నమితులకు ఒక్కొక్కదానికి 1000 రూపాయల చొప్పున మంజూరు చేయబడినవి గుడిసెలు, ఇండ్ల నిర్మాణాలకై యిచ్చుటకు రు 2,179 కూడ మంజూరు చేయబడినవి,

6 నుండి 12 వ తరగతి హరిజన విద్యార్థుల ఉపకార వేతనాల క్రింద రు. 17,875 యివ్వాలని నిర్ణయమైంది.

—

లోకసభలో జనసంఘనాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

నూతన లోకసభ ప్రథమ సమావేశము ప్రారంభము కానున్నందున పార్లమెంటులోని జనసంఘము సభ్యులంతా సమావేశమై రాజ్యసభ సభ్యుడు [illegible] కుడుగా ఎన్నుకున్నారు.

లోకసభలో జనసంఘ నాయకుడుగా శ్రీ యు. ఎం. త్రివేది, డిప్యూటీ నాయకుడుగా శ్రీ బ్రిజ్ రాజ్‌సింగ్, పార్టీ విప్‌గా శ్రీ బ్రహ్మాంజిత్‌సింగ్‌లు ఎన్నుకోబడ్డారు.

లోకసభలో 14గురు, రాజ్యసభలో ఇద్దరు జనసంఘ సభ్యులున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల బృందం

శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ నాయకత్వాన ఉటకమండ్‌కు ప్రయాణం

హైద్రాబాదు, ఏప్రిల్ 15

నాగార్జునసాగర్ కెనాల్స్ చీఫ్ యింజనీరు శ్రీ జి. వి. నరసింహారావు, చీఫ్ యింజనీరు శ్రీ ఏ. ఆర్. వెంకటరామన్, సూపరింటెండింగ్ యింజనీరు శ్రీ ఎం ఎస్ సంపత్ అయ్యంగార్‌లతో కూడిన ఆంధ్రప్రదేశ్ యింజనీర్ల బృందం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నీటి పారుదల సలహాదారు శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ నాయకత్వాన నేడు ఉటకమండ్‌కు బయలుదేరింది.

ఏప్రిల్ 18 నుండి ఉటకమండ్‌లో సమావేశమగు గుల్జారీ కమీషన్‌తో పాటు యింజనీర్ల బృందం కృష్ణా గోదావరి నదీ జలాల విషయమై చర్చిస్తుంది. సమావేశంలో మహారాష్ట్ర, మైసూర్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాల ప్రతినిధులు కూడ పాల్గొంటారు.

శ్రీ గుల్జారీ అధ్యక్షతన కమిషన్ సమావేశం యీ మాసాంతంవరకు జరుగుతుంది, కమిషన్ సభ్యులు యీ మధ్యే ఏడు రాష్ట్రాల పర్యటనను ముగించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడ గత మాసం వారిని కలిశారు. జూలై మాసాంతాని కంద జేయబడు కమిషన్ నివేదికలో వివిధ రాష్ట్రాల అవసరాలేవో వాటి నెలా తీర్చాలో సూచిస్తుందట. అనుకున్న సమయంలో అవసరమైన వివరాలను సేకరించజాలనందుకు నివేదిక ఆలస్యంగా సమర్పించ వలసిన పరిస్థితి యేర్పడిందని కమిషన్ అధ్యక్షులు యీ మధ్య అభిప్రాయ పడ్డారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ యింజనీరు శ్రీ ఎస్. ఏ ఖాదిర్ త్వరలో ఉటకమండుకు బయలుదేరి వేడు బయలుదేరిన యింజనీర్ల బృందముతో కలుస్తారు. ——

నేడే 3 వ లోకసభ ప్రథమ సమావేశం ఆరంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

మూడవ లోకసభ ప్రథమ సమావేశం రేపు 11 గంటలకు ప్రారంభమౌతుంది- అంతకు ముందు 9-45 గంటలకు పేట్ గోవిందదాస్ తాత్కాలిక సభాపతిగా రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. పేట్ గోవిందదాస్ పార్లమెంటు సభ్యులతో 11నుండిప్రమాణ స్వీకారంచేయిస్తారు.

ఏప్రిల్ 17 న సర్దార్ హుకుం సింగ్ సభాపతిగ యెన్నుకుంటారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా సర్దార్ పేరును ప్రతిపాదిస్తారు. సభాపతి యెన్నికానంతరం ఉప సభాపతి యెన్నిక జరుగుతుంది- తేదీ ప్రకటింపబడును- ఈ పదవికై కాంగ్రెస్ పార్టీ శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావును ప్రతిపాదించనున్నట్లు తెలియుచున్నది-

ఏప్రిల్ 17 న రాజ్యసభ సమావేశమారంభమౌ ఉంది- మాతన సభ్యులు ఆ రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు- ఏప్రిల్ 18 న రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు- .....

డా॥ జాకిర్ హుసేన్‌ను బలపర్చాలని స్వతంత్ర పార్టీ తీర్మానం

సర్దార్ హుకుంసింగ్‌కు స్వతంత్ర పార్టీ, పి. ఎస్. పి. మద్దతు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఉపరాష్ట్రపతి పదవికి డా॥ జాకిర్ హుసేన్‌ను బలపరచాలని స్వతంత్ర పార్టీ తీర్మానించింది-

రాష్ట్రపతి పదవికి డా॥ రాధాకృష్ణన్‌ను బలపరచేందుకై యిదివరకే నిర్ణయం గైకొనబడింది-

లోక సభాపతి పదవికి సర్దార్ హుకుంసింగ్‌ను బలపరచాలని గూడ స్వతంత్ర పార్టీ తీర్మానించింది-

పి- ఎస్- పి- పార్లమెంటు సభ్యులు నేడు సమావేశమై హుకుంసింగ్ అభ్యర్థిత్వాన్నే బలపరచాలని నిర్ణయించారు- యీ నెల 17 న తిరిగి సమావేశం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు యెవరిని బలపరచాలో నిర్ణయిస్తారు. లోకసభ పి. ఎస్-పి-నాయకుని యెన్నికకూడ ఆ రోజే జరుగుతుంది- — ..

డా॥ సుబ్బరాయన్ బొంబాయి ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

మహారాష్ట్ర (బొంబాయి) గవర్నర్‌గా నియమింపబడిన డా॥ పి. సుబ్బరాయన్ యీ ఉదయం ఫ్రాంటియర్ మెయిలులో బొంబాయికి బయలుదేరారు. ఢిల్లీ స్టేషనులో ఆయనకు శ్రీయుతులు మురార్జీ దేశాయ్ ఎస్. కె. పాటిల్, డా॥ బి. గోపాలరెడ్డి మరి పలువురుముఖ్యమంత్రి శ్రీ రామకిషన్, ఉన్నతాధికారులు, పలువురు ఎం. పి. లు వీడ్కోలిచ్చారు.

ప్యారిస్ ఏప్రిల్ 15

ఫ్రాన్సు నూతన ప్రధాని ఎం జార్జెస్ పాంపిడు మంత్రిమండలిలోని ముఖ్యమైన మంత్రులు తదితర మంత్రులుగా నియమిస్తూ నేడు నూతన మంత్రివర్గాన్ని ప్రకటించాడు.

రాజీనామా యోచన

నెహ్రూ రాజీనామా యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

నిన్న ప్రధాని బసలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇచ్చిన రాజీనామా ఆమోదింపబడి మరొకరు ఆ పదవికి నియమింపబడేవరకూ కొనసాగవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని కోరడంజరిగింది.

వచ్చేనెలాఖరుకు ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షతకు తాత్కాలికమైన ఏర్పాటుకై వ్యక్తి నిర్ణయం జరుగుతుంది. అంతవరకు శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడుగా పదవి నిర్వహిస్తుంటారు. ఈ తాత్కాలిక ఏర్పాటు డిసెంబరువరకు కొనసాగుతుంది. అప్పుడు ఎ. ఐ. సి. సి. సభ్యుల ఎన్నికతోపాటు రెండేళ్ళ వ్యవధికై నూతన కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరుపబడుతుంది. కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఈసారి ఎవరిని నిర్ణయించాల్సిందీ హైకమాండు ఏమీ ఆలోచించలేదట. శ్రీమతి ఇందిరా గాంధియే ఆ పదవిని స్వీకరించేట్లు నచ్చజెప్పగలరని అభిజ్ఞవర్గాల వారిప్పటికీ భావిస్తున్నారు. కాంగ్రెసు అధ్యక్షునిగా ఎవరినో తెచ్చి సంస్థపై రుద్దే తత్వాన్ని కాంగ్రెసు కార్యవర్గం యీసారి చూపదలచడంలేదనికూడా తెలుస్తున్నది

రాష్ట్ర మంత్రివర్గాలలో మంత్రులుగా చేరినందున ఆంధ్రప్రదేశ్, అస్సాం, బిహార్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల కాంగ్రెసు కమిటీల అధ్యక్ష పదవులకు కొత్తగా ఎన్నికలు జరిపించాలని కాంగ్రెసు కార్యవర్గం అయా పి. సి సిలను ఆదేశించింది. ఎం. పిలుగా ఎన్నికైన పి. సి. సి. అధ్యక్షులు మాత్రం డిసెంబరులో సంస్థాగత ఎన్నికలు జరిగేవరకు కొనసాగాలని నిర్ణయించబడింది.

డిసెంబరులో నూతన కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

మేనెలాఖరులోగా తాత్కాలికపు ఏర్పాటు: అంతవరకు శ్రీ సంజీవరెడ్డి కొనసాగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

నిన్న ప్రధాని బసలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇచ్చిన రాజీనామా ఆమోదింపబడి మరొకరు ఆ పదవికి నియమింపబడేవరకూ కొనసాగవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని కోరడంజరిగింది.

వచ్చేనెలాఖరుకు ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షతకు తాత్కాలికమైన ఏర్పాటుకై వ్యక్తి నిర్ణయం జరుగుతుంది. అంతవరకు శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడుగా పదవి నిర్వహిస్తుంటారు. ఈ తాత్కాలిక ఏర్పాటు డిసెంబరువరకు కొనసాగుతుంది. అప్పుడు ఎ. ఐ. సి. సి. సభ్యుల ఎన్నికతోపాటు రెండేళ్ళ వ్యవధికై నూతన కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరుపబడుతుంది. కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఈసారి ఎవరిని నిర్ణయించాల్సిందీ హైకమాండు ఏమీ ఆలోచించలేదట. శ్రీమతి ఇందిరా గాంధియే ఆ పదవిని స్వీకరించేట్లు నచ్చజెప్పగలరని అభిజ్ఞవర్గాల వారిప్పటికీ భావిస్తున్నారు. కాంగ్రెసు అధ్యక్షునిగా ఎవరినో తెచ్చి సంస్థపై రుద్దే తత్వాన్ని కాంగ్రెసు కార్యవర్గం యీసారి చూపదలచడంలేదనికూడా తెలుస్తున్నది

రాష్ట్ర మంత్రివర్గాలలో మంత్రులుగా చేరినందున ఆంధ్రప్రదేశ్, అస్సాం, బిహార్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల కాంగ్రెసు కమిటీల అధ్యక్ష పదవులకు కొత్తగా ఎన్నికలు జరిపించాలని కాంగ్రెసు కార్యవర్గం అయా పి. సి సిలను ఆదేశించింది. ఎం. పిలుగా ఎన్నికైన పి. సి. సి. అధ్యక్షులు మాత్రం డిసెంబరులో సంస్థాగత ఎన్నికలు జరిగేవరకు కొనసాగాలని నిర్ణయించబడింది.

ఇద్దరు నేపాల్ సైనికులు హతం

విప్లవకారులతో 7 గంటలసేపు యుద్ధములో పలువురికి గాయాలు

రాక్సాల్ (బిహార్), ఏప్రిల్ 15

నేపాల్‌లోని ఖిన్నధోరి అను ప్రదేశంలో గత శుక్రవారంనాడు నేపాల్ విప్లవకారులకు, రాయల్ సైనిక దళాలకు మధ్య జరిగిన యుద్ధములో ఇద్దరు సైనికులు చనిపోయినారు, పలువురు గాయపడ్డారు.

ఈ యుద్ధం జరిగిన ప్రదేశము భారత- నేపాల్ సరిహద్దులు 2న్నర మైళ్ళ దూరాన నేపాల్‌లో ఉంది. ప్రముఖ నేపాలీ కాంగ్రెసు నాయకుడు శ్రీ మేఘరాజ్ ఉపాధ్యాయ ఈ విషయం నిన్న వెల్లడించారు.

రెండు వర్గాలమధ్యా 7 గంటల సేపు సమరం సాగిందట. చివరకు విప్లవకారులు నేపాల్ రాయల్ సైనిక దళంవారిని వెంటనంటి ఒక వైర్లెస్ సెట్‌ను, పిస్తోలును, 18 తుపాకులను స్వాధీనం చేసుకున్నారట.

గాయపడినవారిలో ఒకరిని రాక్సాల్ ఆసుపత్రికి చేర్చారు.

—

ఒకే కాన్పులో ముగ్గురుశిశువులు

ఇల్లెందు, ఏప్రిల్ 15

ఖమ్మంజిల్లా ఇల్లెందు పట్టణములో ఒక స్త్రీ మొదటి కాన్పులో ఆరవ మాసాన నేముగ్గురుమగబిడ్డలనుకన్నది. ముగ్గురూ ఒకే మాదిరిగా ఉన్నారు. ప్రథమంలో పుట్టిన పిల్లవాడు కడుపులోనే చనిపోయినవాడు. తరువాత పుట్టిన ఇద్దరు పిల్లవాండ్లు పుట్టిన అరగంటకే మృతి చెందినారు.

మద్యనిషేధ కార్యకర్తల సమ్మేళనం

ఈ నెల 25 నుండి విజయవాడలో

హైద్రాబాద్, ఏప్రిల్ 15

ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ కార్యకర్తల సమ్మేళనము ఏప్రిల్ 25 నుండి విజయవాడలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యనిషేధ సంఘం నేడొక ప్రకటనలో వెల్లడించింది.

సమ్మేళనాన్ని రాష్ట్ర మద్యనిషేధ ఎక్సైజు మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు ప్రారంభిస్తారు. శ్రీ గాంజీ మాణిక్యరావు అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం యేర్పాటు చేయబడింది.

సమ్మేళనానికి ఒకరోజు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యనిషేధ సంఘము సమావేశం పాధు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుగుతుంది.

.....

అల్జీరియాలో మరో 18 మంది మృతి

అల్జీర్స్, ఏప్రిల్ 15

నిన్న అల్జీరియా అంతటా విధ్వంసకృత్యాలలో 18 మంది చనిపోయారని 24గురు గాయపడ్డారనీ సైనికాధికారులు నేడు తెలిపారు. చనిపోయిన వారిలో 17గురు, గాయపడిన వారిలో 19 మంది ముస్లింలు.

గోవా విముక్తికి లండన్ సభ హర్షం

వలసరాజ్య విముక్తి ఉద్యమవాదుల వార్షిక సమావేశంలో తీర్మానం

లండన్, ఏప్రిల్ 15

వలస రాజ్యవిముక్తి ఉద్యమవాదుల వార్షిక సమావేశం నిన్న ఇక్కడ జరిగినప్పుడు గోవా విముక్తి పట్ల హర్షంప్రకటిస్తూ తీర్మానం ఆమోదించబడింది.

గోవా విముక్తికై భారత ప్రభుత్వం పోలీసు చర్యను గైకొనడాన్ని నిరసిస్తూ తీర్మానానికి తేబడిన సవరణ 879 ఓట్లు ప్రతికూలముగా 71 ఓట్లు అనుకూలముగా వచ్చి విగిపోయింది.

శాంతి కంకణధారులు సంఘానికి చెందిన స్టువార్డు మోరిస్ సవరణను ప్రతిపాదిస్తూ నియో కలోనియలిజాన్ని ఎదుర్కోడానికి ఏకైక వైదిక ప్రతిపత్తిక పూర్తిగా హింసావర్జితమేనన్నాడు- లీడ్స్ ఫ్రాంటియర్ కౌన్సిల్ ప్రతినిధి అయిన ఒక భారత యువకుడు శ్రీజి-పాండేమాట్లాడుతూ గోవా ప్రజలు విముక్తులు కావడానికి సాయపడడం ఇండియా ధర్మమనీ చివరకు బలప్రయోగంఅవసరమయ్యే వరకూ కూడా అన్ని విధానాలనూ ఇండియా అనుసరించి చూసిందనీ అన్నాడు- "హింసా పద్ధతి తప్పే కావచ్చు కాక, కాని కానిస్వాం అంతకంటె నిష్కళంకమైనది" అని శ్రీ పాండే తెలిపారు. .....

లోకసభ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు

శ్రీ ఎ. కె. గోపాలన్ ఎన్నిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 15

కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీ నేడిచట సమావేశమై లోకసభ కమ్యూనిస్టు నాయకుడుగా శ్రీ ఎస్. ఏ. డాంగే స్థానే శ్రీ ఎ. కె. గోపాలన్‌ను యెంపిక చేసింది.

వరంగల్, తిరుపతులలో పాంతీయ గ్రంథాలయాలు

హైద్రాబాదు, ఏప్రిల్ 15

వరంగల్లులోఒకటి, తిరుపతిలోమరొకటి- రెండుప్రాంతీయగ్రంథాలయాల్ని 1962-63 లో స్థాపించడానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెడుతున

మీరు అద్భుతపడెదరు

మేము మీకు వివరంగా విలువగల మరియు తక్కువ వెలగల వాటివల్ల కలుగు లాభనష్టములు, రకరకాలవి చూపించగలము. ఎల్లప్పుడు జ్ఞాపకముఉంచుకొనుడు. మంచి వస్తువులు మంచి వెలకు దొరుకును. కొందరు మాస్నేహితులనుకునేవారు రంగుకు రంగుకలిపి నికర వస్తువులు నక్లీ వస్తువులతో పోటీ జరిపి మమ్ము ఆకర్షింపాలు చేయుటకు అనవసర శ్రమ పడుచున్నారు. తెలియని అమాయకులను పెడత్రోవపట్టించి, వెండి దొరికే వెలకు బంగారము అమ్ముజూపుచున్నారు. అవ దైన వచ్చునిలి అద్దముల జోడు 5 లేక 10 రూపాయలకు అమ్మబడునో అవే అద్దములు 20 లేక 30 రూపాయలకు యెందుకు అమ్ముబడును? ఇది తెలిసికొనుటకు యీ క్రింది అడ్రసువారితో తెలిసికోండి:

మేనేజర్, షోరూం, కాళ్ళానా

డా॥ ఎస్. ఎం. లుఖ్మాన్,

ప్రత్యేక నేత్రపరీక్షా నిపుణుడు

"జనతా ఆప్టీషియన్"

నిజాంపాహిరోడ్, హైదరాబాద్

ఫోన్: 5141.

4 వ సంయుక్త వారము

తా: జమున, రమణమూర్తి, యస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, రమణారెడ్డి, రాజశ్రీ.

దీపక్ మహల్

హైదరాబాద్

రాజేశ్వర్

సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్

—నవయుగ విడుదల.

2 వ వారము

ఏప్రిల్ 16 నుండి 19 వరకు

ఉ॥ 11-30 గం.

ప్రత్యేక ఆటలు.

సతీ అనసూయ

తా: ఎన్. టి. రామారావు, అంజలి, జమున, రేలంగి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5316

సమత్తరమైన 4 వ వారం

గాను ఫిల్మ్స్ (మద్రాసు) వారి

*** ఝూంపా ***

నారంగ్

(థియేటర్ కంటోన్మెంట్) ఫోన్: 4776

ప్రతిరోజు 3 ఆటలు: 12.15, 3-30, 6-30.

4 వ వారం

మోహన్ - బొరంగాబాద్

లక్ష్మి భారత్

నాందేడ్ మరాబూబ్‌నగర్

—ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

వాషింగ్టన్, న్యూయార్క్‌లలో శివాజీగణేశన్

లింకన్ వాషింగ్టన్‌లకు శ్రద్ధాంజలి

వాషింగ్టన్, ఏప్రిల్ 14

ప్రసిద్ధ తమిళ నటుడు శివాజీ గణేశన్ అమెరికా రాజధాని నగరము చేరక తొలిరోజునే అమెరికన్ మహా నాయకులు అబ్రహాం లింకన్, జార్జి వాషింగ్టన్‌లకు శ్రద్ధాంజలి సమర్పించారు. ఆరోజునే - అంటె ఏప్రిల్ 5 గురువారంనాడు అమెరికన్ నాటక కళనుకూడా చూచారు.

శ్రీ శివాజీ గణేశన్ లింకన్ స్మారకమందిరాన్ని సందర్శించిఅక్కడ నిలువు ప్రమాణపు లింకన్ ప్రతిమకు ఎదురుగా పద్మాసనం వేసి కూర్చుని, ప్రెసిడెంట్ లింకన్‌మాటలనుకున్నప్పుడెల్లా గాంధీ మహాత్ముడు జ్ఞాపకము వస్తాడన్నారు.

ఈ స్మారక భవనం ఉత్తర, దక్షిణ గోడలమీద లోకప్రసిద్ధమయినలింకన్ గెటిస్ బర్గు ప్రసంగం చెక్కి ఉండటం శ్రీ గణేశన్ చూచారు.

వాషింగ్టన్ జాతీయస్మారకచిహ్నం వద్ద శ్రీ గణేశన్, ఆయన బృందము లిస్టులో ఆ నిర్మాణ అగ్రానికి యెక్కి అక్కణ్ణుంచి వాషింగ్‌టన్ నగరాన్ని నలుదిశలా చూచారు.

వాషింగ్‌టన్ స్మారక చిహ్నము చుట్టూ ఉన్న విశాల మైదానములో పిల్లలు బేస్‌బాల్ ఆడుతుంటే శ్రీ గణేశన్ చూచి తాను అమెరికాలో ఉండే ఈరెండు నెలల్లో ఎప్పుడో వొక సారి వృత్తి రీత్యా ఆదేవారి ఆట చూడాలని ఉన్నదన్నారు.

శ్రీ గణేశన్ ఇతర ప్రదేశాలు చూడబయలుదేరే ముందు ఇండియా రాయబారి బి. కె. నెహ్రూ సు కలిశారు. వీరిద్దరూ ఇండియన్ ఫిల్ము పరిశ్రమ, శ్రీ గణేశన్ అమెరికాపర్యటన గురించి మాట్లాడుకొన్నారు.

శ్రీ గణేశన్ చూచిన మొదటి అమెరికన్ నాటక రంగస్థలం ఎరినా థియేటరు. ఈ థియేటరు లాభాపేక్ష లేనిది దీని నిధులలో అత్యధిక భాగం స్వచ్ఛంద దాతల నుంచి వస్తున్నది. గుండ్రని రంగస్థలం ఉండే ఈ రకము థియేటరు తనకు పరిచయమున్న దేనని చిన్నప్పుడు తాను నటించిననాటకాలు ఇటువంటి రంగస్థలం మీదే వేసేవారని శ్రీ గణేశన్ అన్నారు.

శుక్రవారం (ఏప్రిల్ 6) నాడు శ్రీ గణేశన్ అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు)లో ఏకైక భారతీయ సభ్యుడు దిలీప్‌సింగ్ సాంద్‌ని కలుసుకొన్నారు. శ్రీ గణేశన్ వాయిస్ ఆఫ్ అమెరికా స్టూడియోలకి వెళ్ళి అక్కడివారిని కలుసుకున్నారు. ఆయన వాషింగ్‌టన్ నగరములో నేషనల్ ఆర్టు గ్యాలరీ, కాంగ్రెసు లైబ్రరీవంటి ప్రదేశాలు కూడా చూచారు.

శ్రీ శివాజీ గణేశను సోమవారం నాడు న్యూయార్కుచేరిఆరోజేసమితి కార్యాలయాన్ని సందర్శించారు. చలన చిత్ర సంఘంవారు ఆయనకు విందుచేశారు. అకాడమీ అవార్డులు బహూకరణ కార్యక్రమాన్ని కూడా ఆయన వెళివిజన్‌లో చూశారు. మోషన్ పిక్చర్సు ఎక్స్పోర్టుఅసోసియేషన్ దక్షిణాసియా శాఖ డైరెక్టరు చార్లీస్ఈగన్ టవర్ సీస్ పెన్ క్లబ్బులో ఇచ్చిన విందు అనంతరం శ్రీ గణేశన్ సమితి కార్యాలయాన్ని చూశారు సమితి కార్యాలయంలో విదేశ సంబంధాల విభాగానికి చెందిన జి. ఎల్. ఓబెరాయ్(ఇండియా) ఆయనకుసమితి కార్యాలయం తిప్పి చూపారు.

శ్రీ గణేశన్ అమెరికాలో రెండు నెలలుండి చలనచిత్రపరిశ్రమ కేంద్రాలను, నాటకశాలలుచూస్తారు. వాయిస్ ఆఫ్ అమెరికా రేడియోలో ప్రసారనిమిత్తం తమిళంలో ఒక ఇంటర్వ్యూ రికార్డు చేసిన మీదట నాటక రంగము పలుకుబడి గురించి చెబుతూ శ్రీ గణేశన్ "ప్రజలలో అభిప్రాయ కల్పనకు అన్నిటికంటె నాటకంబలమైనసాధనం. ఎందుకంటే నటుడు ప్రేక్షకునితో ముఖాముఖి ఉండేఅవకాశం అందులో ఉంటుంది" అన్నారు

ఇంగ్లీషుసినీమాలలోతనకుఅభిమాన పాత్రమైనది "గ్యాస్‌లైట్" అనేచిత్రమనీ దానిని తాను "పదకొండుసార్లు" చూచానని శ్రీ గణేశన్ చెప్పారు.

శ్రీ శివాజీగణేశన్ న్యూయార్కులో ఉండగా తన అభిమాన తారలలో ఒకరైన ఫ్రెడరిక్ మార్చ్‌ని కలుసుకోవాలనుకుంటున్నారు. ఆయన ఇప్పుడు "గిడియన్" అనే చిత్రంలో నటిస్తున్నారు.

దారిలో లండన్‌లో "నైట్ ఆఫ్ సర్స్టు రామ" అన్న చిత్రం నిర్మిస్తున్న, దర్శకత్వం వహిస్తున్న మార్క్ రాబ్సన్‌ని తానుకలుసుకున్నానని శ్రీ గణేశన్ చెప్పారు. గాంధీ మహాత్ముని జీవితాన్ని చిత్రించే ఈ ఫిల్ము ఇప్పుడు ఇండియాలో నిర్మాణమవుతున్నది. శ్రీ గణేశన్ గాంధీ అభిమాని. ఈ చిత్రం రిలీజ్ కూడా తాను చూచానని శ్రీ గణేశన్ చెప్పారు.

శ్రీ శివాజీ గణేశన్ వాషింగ్‌టన్‌లో గడిపిన మూడు రోజుల్లోనూ రెండు ప్రముఖ వాషింగ్‌టన్ పత్రికల నాటక వ్యాఖ్యాతలను కలుసుకున్నారు శ్రీ గణేశన్ గౌరవార్థం ఇండియా రాయబార కార్యాలయంలో అసిస్టెంటు కల్చరల్ ఎటాచీ డాక్టర్ ఎస్. ఏ. ఎస్. చారి చేసిన విందుకి వాషింగ్‌టన్ పోస్టు పత్రిక నాటక వ్యాఖ్యాత దీర్ఘర్డుతో హాజరైనారు ఈయనఅవగాహనలో శ్రీగణేశన్ గురించి వ్రాస్తూ ఆయన"భారతదేనపుక్లార్ చిగేబుల్" అయినకు వాషింగ్టన్‌లో చిరస్మరణీయమైన ఆతిథ్యం ఈయగలరు" అని వ్రాశారు.

వాషింగ్టన్ పోస్టు సొసైటీ కాలమిస్టు లిద్దరిలో ఒకరగు ఈయన శ్రీ గణేశన్ గురించి ఒక పూర్తి వ్యాసం వ్రాస్తూ ఇండియా ఫిలిం ప్రపంచంలో శ్రీ గణేశన్ రుడాల్ఫ్‌వాలెంటినో వంటివారని ఉద్ఘాటించారు.

శనివారంనాడు వాషింగ్టన్‌లో వాయిస్ ఆఫ్ అమెరికా తమిళ ప్రసార కార్యక్రమాల ఎడిటర్ శ్రీ పి. చిన్నరాజ్ శ్రీగణేశన్ గౌరవార్థం విందు చేశారు.

లఘుపరిశ్రమల స్థాపనకు స్థానికులు ముందంజ వేయాలి

మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య ఉద్బోధ: ఉస్మాన్‌గంజ్ అభివృద్ధి కృషిపరిశీలన

హైదరాబాదు, ఏప్రిల్ 15

నిరుద్యోగ సమస్యా నిర్మూలనకై లఘుపరిశ్రమల స్థాపనకుముందంజవేసిసాయపడాల్సిందిగా రాష్ట్రలఘుపరిశ్రమలమంత్రి డా॥ ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య వ్యాపారస్తుల నుద్బోధించారు.

నిన్న సాయంత్రం ఉస్మాన్‌గంజులో హైదరాబాదు వ్యవసాయ మార్కెటు కమిటీ తరపున డా॥లక్ష్మీనరసయ్యకు, వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామ రెడ్డికి సన్మానం జరుపబడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా॥ లక్ష్మీనరసయ్య ప్రభుత్వం లఘుపరిశ్రమలరంగములో ప్రయివేటు పరిశ్రమదారులకు వీలున్నంతవరకూ సాయపడగలదన్నారు. సనత్‌నగర్ పారిశ్రామిక క్షేత్రములో బైటిపారిశ్రామికవేత్తలు ఏదో ఒక పరిశ్రమను స్థాపిస్తుంటే స్థానిక వ్యాపారస్తులు ప్రోత్సాహంచూపక సిగ్గుపడుతూ వెనుకనే ఉండిపోతున్నారని డా॥ లక్ష్మీనరసయ్య పేర్కొన్నారునగరాలలోలఘుపరిశ్రమలఅభివృద్ధి చెందడానికి గతరెండేళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 10 లక్షల రూపాయలను కేటాయిస్తున్నది. కాని ఏ వ్యాపారస్తుడూ ముందంజవేయకపోవడంతో యీ ధనం వినియోగము కావడంలేదు. నిరుద్యోగ పరిష్కారానికి లఘుపరిశ్రమల స్థాపనకై ప్రతివారూ ముందంజవేసి డిమాండులో ఉన్న వస్తువుల ఉత్పత్తికి పూనుకోడం ధర్మం అని మంత్రి ఉద్బోధించారు. హైదరాబాదులోనే తయారుచేయగల అవకాశంఉన్న ట్రాన్సిస్టర్లను ప్రజలు జపాన్‌నుండి తెప్పించుకోవలసి రావడాన్ని యీ సందర్భముగా ఆయన ఉదాహరించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ బలరామ రెడ్డి ప్రసంగిస్తూ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటికి ఎదురవుతున్న సమస్యలు ఇబ్బందుల పరిష్కారానికి కృషిచేయగలనన్నారు.

హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త స్వాగతమిచ్చారు. 1955 లో నగరానికి వ్యవసాయ మార్కెట్లచట్టం అమలు పరచబడిన తర్వాత హైదరాబాద్, సికింద్రాబాద్, చాందాయిగణగుట్టలలో స్థాపించబడిన మూడు మార్కెట్లు పిమ్మట ఒకటిగా సంలీనమైనట్లుఆయన పేర్కొన్నారు.

ఉస్మాన్‌గంజ్ మార్కెట్‌ను గురించి తెలుపుతూ శ్రీసీతయ్యగుప్త ఏటా కిసాన్లనుండి 8 లక్షలు వసూలుచేయబడుతున్నప్పటికీ మార్కెట్ అభివృద్ధికి ఆ ధనాన్ని వినియోగింపలేకపోతున్నామనీ మార్కెట్ కమిటీ శీఘ్రాతిశీఘ్రాన్ని అమలుపరచడానికి ప్రభుత్వ శాఖల్లో జాప్యం ఎంతో ఇబ్బందికరంగా ఉందనీ అన్నారు. మార్కెట్ కమిటీ ఏర్పాటైనప్పటినుండి ఉస్మాన్‌గంజ్ మార్కెట్ కుగానురు 88920లు వెచ్చించబడి సౌకర్యాలు ఏర్పాటైనట్లాయన పేర్కొన్నారు. లక్ష 64 వేల రూపాయలతో మునీర్‌బాగ్ అను పేరుతో ఉస్మాన్‌గంజ్ ప్రక్కనే ఉన్న 8 ఎకరాల ప్రాంతాన్ని కూడా మార్కెట్ కమిటీ సంపాదించిందనీ మున్సిపల్ కార్పొరేషన్ వారుప్లానుల్ని మంజూరు చేశారని శ్రీ గుప్త తెలిపారు.

శ్రీ ఉప్పల వెంకట్రావు, శ్రీ సత్యనారాయణ గుప్త కూడా ప్రసంగించారు.

పెట్రోలియం ఉత్పత్తులపై అదనపు పన్ను

తగ్గిస్తూ భారత ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

పెట్రోలియం ఉత్పత్తులపైఅదనపు అడ్‌హాక్ పన్నును మొన్నటి నుండి తగ్గిస్తూ భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఆయిల్ ధర విచారణ (దామ్‌లే) కమిటి నివేదికపై యీ తగ్గింపునకు ప్రభుత్వం అంగీకరించింది

శ్రీ పాంచాల నరసింహదేవాలయ గోపురం

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి శంకుస్థాపన

నెల్లూరు, ఏప్రిల్ 15

శ్రీపాంచాల నరసింహదేవాలయ గోపురానికి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ-ని- సుబ్బారెడ్డి మొన్న శంఖుస్థాపన జరిపారు.

ఇచటికి 40మైళ్ళ మేరలోనున్న ఈ ఆలయధర్మశాలకు జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు శంకుస్థాపన జరిపారు.

దేవాలయమున్న గుడవోలు, గోనుపల్లిగ్రామాల మధ్య విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కల్పించుటకు 2.5 లక్షలు ఖర్చుపెట్టబడునని మంత్రి శంకుస్థాపన సందర్భముగా తెలిపారు.

శ్రీ సుబ్బారెడ్డి మొన్న తన నియోజక వర్గమైన రాపూర్‌లో దాదాపు 400 మైళ్ళు పర్యటించారు. వివిధ చోట్ల మంత్రి ఉపన్యసిస్తూ ప్రజలు తనను గెలిపించినందుకు కృతజ్ఞత తెలిపారు. ప్రజలుతమసమస్యలను బాగా చర్చించుకొని తగు సూచనలు చేయాలని ఆయన కోరారు.

2500 మీటర్ల ఎత్తున ఇంధన వాయువు గొట్టం

తిరుపతి, ఏప్రిల్ 15

సముద్రమట్టానికి 2500 మీటర్ల ఎత్తున కళాసియన్ పర్వత శ్రేణి మీదుగా ఇంధన వాయువు గొట్టము (గ్యాస్ పైపు లైన్) నిర్మించబడుతూంది.

ఈ గొట్టము లోతైన లోయలనూ, నదులను దాటి వెళ్ళుతుంది. గ్యాసు పైపు లైన్ల నిర్మాణములో యింత కష్టమైన పని యింతవరకు సోవియట్ దేశములోగాని, విదేశాలలోగాని జరగలేదని నిపుణుల అభిప్రాయం.

(టాస్)

డా॥ ప్రభాకర్ వర్ధన్ భద్రాచల క్షేత్రయాత్ర

(మా విలేఖరి)

గద్వాల, ఏప్రిల్ 15

గద్వాలలోని శ్రీరామకృష్ణఆయుర్వేదఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీయుత డాక్టర్ ప్రభాకరవర్ధన్‌గారు గద్వాల తాలూకాలోని సుప్రసిద్ధమైన అంజనేయ క్షేత్రమైన వీరపల్లిలో ప్లవనామ సంవత్సరం శ్రావణమాసం నుండి రామకోటి మహాయజ్ఞం ప్రారంభించి మార్గశిర మాసమున సప్తాహంతో జయప్రదంగా ముగించినారు.

వీరపల్లిలో జరిగిన రామకోటి వ్రాతపుస్తకములన్నిటినీ భూలోకవైకుంఠమైన భద్రాచల క్షేత్రంలో శ్రీరామచంద్రుని పాదసన్నిధిలో సమర్పించుటకుగాను ఈ నెల 15-4-62 నరియగు శుభకృత్సువామ సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి ఆదివారం పగలు రైలుకు గద్వాలనుండి భక్త బృందము భద్రాచలమునకు ప్రయాణమగుచున్నది.

ప్రతిసంవత్సరంవలెకాక ఈసంవత్సరం పండ్రెండు సంవత్సరములకు ఒకసారి వచ్చే పూర్ణ పుష్కరము రామన్నది. శ్రీరామ నవమి నుండి యీ పౌర్ణమి వరకు యీ పర్వ ప్రభావముండగలదు. తెనుగువారి గంగయనబడే పవిత్ర గోదావరిలో స్నానమూ శ్రీరామపదసేవ చేసుకొనుట ప్రతివానికి పరమ ప్రయోజనము.

ఈ దృష్టితో బయలుదేరనున్న శ్రీ రామకృష్ణ ఆయుర్వేదాశ్రమంవారి రామకోటిభక్త బృందంవారు శ్రీరామ భక్తులైనవారందరూపవిత్రసంకల్పంతో బయలుదేరి ఏకాదశినాడు యీ రామకోటిబృందంతో కలిసివెళ్ళిన భాగుండునని భక్తకోటిని అర్థిస్తున్నారు

శ్రీ డాక్టర్ ప్రభాకర వర్ధన్‌గారు వీరపల్లి సప్తాహం తర్వాత మహబూబు నగరం జిల్లాలోని పవిత్రమైన ప్రసిద్ధ వేంకటేశ్వర క్షేత్రమయిన మన్నెంకొండలో రామకోటి ఆరంభించారు. ఈ యజ్ఞము యీనెలపంచమి నుండి ప్రారంభింపబడినది.

సోషల్ వెల్ఫేర్ డైరెక్టొరేట్ రద్దు

శాసనమండలి సభ్యుడు శ్రీ జగన్నాథం అభిప్రాయం

హైదరాబాదు, ఏప్రిల్ 15

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిసభ్యుడు శ్రీ నముకంటి జగన్నాథం ఇలా అభిప్రాయం వెల్లడిస్తున్నారు:

"అధికార వికేంద్రీకరణ ద్వారా పంచాయతీరాజ్యం నెలకొన్న విదప ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకు తలమానికమైనది. ప్రభుత్వ శాఖలన్నింటిలో పంచాయతీరాజ్యశాఖకు ప్రణాళికా కార్యనిర్వహణవల్ల అధికార వికేంద్రీకరణద్వారా అగ్రతాంబూలం లభిస్తుంది. తాలూకాస్థాయిలోపంచాయతీ సమితులు, జిల్లా స్థాయిలో జిల్లాపరిషత్తు శక్తివంచనలేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నవి. జిల్లా పరిషత్తులకుగల బాధ్యతలలో ప్రధానమైన అంశములు వ్యవసాయ, విద్యా, సాంఘికసేవ, చిన్న నీటి వనరులు, ఇతర చిన్న చిన్న గ్రామాభివృద్ధి కార్యక్రమాలు- చాలావరకు జిల్లాపరిషత్తులకు ప్రణాళికా శాఖయే శరణ్యము. ఇట్టి తరుణంలో ఒక ప్రధానమైన అంశాన్ని ప్రభుత్వ దృష్టికి, ప్రజలదృష్టికి తేగోరుచున్నాను. ప్రణాళికాంగములో వెనుకబడిన హరిజన జాతుల అభివృద్ధికి మూడవ పంచవర్ష ప్రణాళికలో 88 పథకాలు వేయబడినట్లు చెప్పబడుతున్నది. వీటికి ఖర్చు 282.90 లక్షలు ఖర్చుఅగునట్లు నిర్దేశింపబడినది. 150 బావులు అదనముగా త్రవ్వబడుతాయనియు, 25 వేల గృహవసతి నివేశస్థలాలు సేకరింపబడతాయని విన్నట్టి పరచబడియున్నది. మూడవ ప్రణాళికలో ఇదిశుభోదర్కమైన విషయమే. కాని యీ పనులన్నింటిని ప్రణాళికాశాఖ ద్వారా జిల్లాపరిషత్తు స్థాయీసంఘముల ప్రతిపాదిత తీర్మానాలద్వారా తాలూకా స్థాయిలో పంచాయతీ సమితుల చేతులపైనుండి పనులుసర్వహింపుచుట మంచిదను విషయం సూచిస్తున్నాను. అంతేగాక పరిపాలనా సంస్కరణ సూత్రాన్ని దృష్టియందుంచుకొని సోషియల్ వెల్ఫేర్ డైరెక్టొరేట్‌లాంటి నిరుపయోగకరమైన డిపార్టుమెంటులను కొన్నింటిని యెత్తివేయుటలు జరగాలనవిజ్ఞప్తిజేస్తున్నాను. జిల్లాస్థాయిలో జిల్లాపరిషత్తుకు అంగాంగీభూతమైన అరవస్థాయి సంఘము వెలకొకమారు సమావేశమై మొత్తం హరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని సమాలోచనలు సమీక్షలు జేస్తుంటుంది. జిల్లాకలెక్టరుఅన్నిటివెలెఱుసాంఘికసంక్షేమస్థాయీ సంఘానికిగూడా అధ్యక్షతవహిస్తారు. పనులపూర్వాపరాల విచారణ కొత్తవాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకొనుటకు తగిన ఏర్పాట్లు స్థాయీసంఘము ద్వారా జేయబడుతున్నవి. ఈ పరిస్థితులలో జిల్లాస్థాయిలోగల సోషల్ వెల్ఫేర్ సిబ్బందిని తగ్గించి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటును బొత్తిగా రద్దుజేసి ప్రణాళికాశాఖకు వెనుకబడిన, హరిజన, సంక్షేమనిధులు అప్పగించి ప్రణాళికా శాఖ, జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు ఈ కార్యభారాన్ని వహిస్తే సిబ్బంది ఖర్చులక్రింద వ్యయమవుతున్న లక్షల రూపాయలు మీదలకు అభివృద్ధి దాయకమగు పనులకు ఉపయోగపడుతాయి. నేను గత మార్చినెలలో జరిగిన నల్లగొండ జిల్లా పరిషత్తు సాంఘిక సంక్షేమ స్థాయీసంఘానికి హాజరైనాను. అందులో విద్యార్థుల స్కాలర్ షిప్పులు మంజూరుజేసేవిషయం చర్చలోకి వచ్చింది. అక్కడి సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు జిల్లాలోగల మొత్తం హరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు యివ్వగా మరొక ఐదువేల రూపాయలు మిగిలిపోయినట్లు తెలిపినారు. ఆ మొత్తం కొత్త సంవత్సరం "లాప్సు" కాకుండా వాటిని సిబ్బంది ప్రయాణ ఖర్చుక్రింద మంజూరీ యివ్వవలసిందిగా స్థాయీసంఘము ముందుకొక సూచన తెచ్చినారు. మొత్తం స్థాయీసంఘ సభ్యులు కలెక్టర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఐకకంఠ్యంగా ఆ సూచనను వ్యతిరేకించి ఆ డబ్బును హాస్టలు ప్రయోజనాలకు వ్యయపరచవలసిందిగా ప్రభుత్వానికి తెలుపుకొనుటకు తీర్మానించినారు.

కాబట్టి సోషల్ వెల్ఫేర్ డైరెక్టొరేటును యెత్తివేసి ఆ సిబ్బంది ఖర్చులను ప్రణాళికా వ్యయములో క్రోడీకరించి జిల్లా పరిషత్‌ల ద్వారా చురుకుగా ప్రణాళికాశాఖవారు పనులు జరిపించే కార్యభారాన్ని నిర్వహిస్తారని ఆశిస్తున్నాను."

ఉషాకంపెనీ ఏజంట్ల జోనల్

సమావేశము 16వ తేదీ ఉదయము నిజాంద్రాబాద్‌లోని బాయ్ స్కాట్స్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రారంభమవుతుంది.

ఓ.ఏ.ఎస్.నాయకుడు జోహాద్‌కు మరణ శిక్ష

ప్యారిస్, ఏప్రిల్ 15

రహస్య సైనిక సంస్థ (ఓ. ఏ. ఎస్.) నాయకుడు మాజీ జనరల్ ఎడ్మండ్ జోహాద్ (57)కు నిన్న రాత్రి మరణశిక్ష విధింపబడింది. ఈశిక్షను వ్యతిరేకిస్తూ అల్జియర్స్‌లోనియూరోపియన్లు సమ్మె చేయనున్నారని కొన్ని వర్గాల ద్వారా తెలిసింది

న్యాయస్థానం తీర్పు నిచ్చినపుడు కోర్టు గదిలో డిగాలీ వ్యతిరేక నినాదాలు మిన్ను ముట్టాయి.

ప్రెసిడెంట్ డిగాలీ కల్పించుకున్న చో మరణశిక్ష తప్పగలదని భావించబడుచున్నది జోహాద్ మాత్రం క్షమాపణ కోరడని జోహాద్‌పక్షాన వాదించిన న్యాయవాది సైనిక ఉన్నత న్యాయస్థానానికి తెలిపాడు.

జోహాద్‌కు మరణశిక్ష విధించిన అల్జీరియాలో నూతనవిప్లవం చెలరేగుతుందని ప్యారిస్ బార్ అధ్యక్షుడు శిక్షవిధించుటకు పూర్వము తెలిపాడు. శిక్ష అమలుజరిగిన జోహాద్‌ను కాల్చివేయరట. గండ్రగొడ్డలిచే తల నెగురగొట్టాలని న్యాయస్థానతీర్పులో నుంది.

ప్యారిస్ వార్తాపత్రికలు నిన్న జోహాద్ మరణశిక్షకు అధిక ప్రాధాన్యత నిచ్చి మొదటిపేజీలో వార్తను ప్రచురించినవి.

నేపాల్ మాజీ మంత్రులు

విడుదల కానివారు కొందరు, విడుదలైన వారిపై కూడా నిఘా

ఖాట్మాండు, ఏప్రిల్ 15

నేపాలులో పదవీచ్యుతంచేయబడిన కొయిరాలా మంత్రి వర్గంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న శ్రీ శివరాజ్ పంత్ 16 మాసాల నిర్బంధం అనంతరంవిడుదలకావింపబడినప్పటికీ ఖాట్మాండులోయ ప్రాంతాలను దాటి సంచరించరాదని నిఘా ఆతనిపై ఉంచబడింది. ఆయనచెల్లెలు శ్రీమతిద్వారకా రాణి కాపురాణి యిప్పుడు భారత దేశంలో ప్రవాసంలోఉంది. ఆమె కూడా కొయిరాలా మంత్రి వర్గంలో ఉపమంత్రిగిరా పనిచేసింది. నేపాల్‌కు తిరిగి రావాలని లేదా వారి ఆస్తులు వశపరచుకో బడుతాయనీ అల్టిమేటం ఇవ్వబడిన 159 మంది ప్రవాస నేపాలీలలో ఆమె ఒకరు.

ఖాట్మాండువద్దగల సుందరిజల్ శిబిరంలో ఇంకా అర్గురుమాజీమంత్రులు, స్పీకరు నిర్బంధంలో ఉన్నారు.

ఇందోర్ జైలునుండి ఇద్దరి పరారీ

గోడదూకగా కాలువిరిగిన మరో హంతకుని పటుబడి

ఇందోర్, ఏప్రిల్ 15

దీర్ఘకాల శిక్షలు అనుభవిస్తున్న ముగ్గురు ఖైదీలు గతరాత్రి ఇందోర్ సెంట్రల్ జైలులో తమ గదులకున్న ఇనుప కటకటాలను ఎలాగో కోసివేసి జైలుకువచ్చి జైలుచుట్టూ ఉన్న 14 అడుగుల ఎత్తుగల గోడఎక్కి వెలుపలికిదూకి ఇద్దరు మాత్రంపారిపోయారు. ఈ దూకడంలో ఒకని కాలు విరిగి అక్కడేపడి ఉన్నందున తెల్లవారిన పిమ్మట తిరిగి పట్టుబడ్డాడు.

మిగిలిన ఇద్దరూ చారిలో ఎదురైన ఇద్దరు పాల వ్యాపారస్తులను అడ్డగించి వారి దుస్తుల్నిధరించి 8 మైళ్ళదూరాన ఉన్న సన్వేర్ అను చోటికి చేరారు. వారక్కడే దాగొని ఉన్నారని జైలు అధికారులు భావిస్తున్నారు.

కాలువిరిగి పట్టుబడినదొంగమాత్రం ఒక హత్యకేసులో జన్మఖైదు శిక్షనను భవిస్తున్నాడు. మిగిలిన ఇద్దరూ మూడేసి కేసుల్లో మొత్తము 7-8 సంవత్సరాల శిక్షను అనుభవిస్తున్న వాళ్ళే. పోలీసులు వారికై వెదుకుతున్నారు.

మాజీ సైనికులకు సైనిక శకటాల విక్రయం

హైదరాబాదు, ఏప్రిల్ 15

మిగులుగావున్న అనేక సైనిక శకటాల (బి) ను మాజీ సైనికులకు పౌరజీవనంలో వారి పునరావాసం నిమిత్తం విక్రయిస్తారు. హైదరాబాదు,సికింద్రాబాదు జంటనగరాలలో సహా హైదరాబాదు జిల్లాలో నివసిస్తున్న మాజీ సైనికులు ఈ శకటాలను కొనదలచినట్లయితే (కొత్తఢిల్లీ రక్షణమంత్రిత్వశాఖ భారత ప్రభుత్వ డైరెక్టొరేట్-జనరల్ (సప్లయి, డిస్పోజల్-ద్వారా) పూర్తి వివరాలకొరకు హైదరాబాదు-4 లోని జిల్లాసైనికులు, నావికులు వైమానికులబోర్డు కార్యదర్శి మేజర్ మిర్జా ఆలీద్‌ను పనిరోజులలో కార్యాలయవేళలలో సంప్రదించవలెను.

విచారణలేకుండా నిర్బంధంలోఉన్నవారు

అందరూ విడుదలకావాలని తూర్పుపాకిస్తాన్ నాయకుల ప్రకటన

ఢాకా, ఏప్రిల్ 15

ప్రజానాయకులుగానీ యువకులుగానీ వివిధవ్యాజ్యాలుగానీ ఎవరైనాసరే చారణ జరిపించకుండా నిర్బంధంలో ఉన్నవారందరినీ విడుదల చేయాలిందిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్నికోరుతూ తూర్పుపాకిస్తాన్ ప్రముఖ రాజకీయ నాయకులు పదుగురు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ ప్రకటన చేసినవారు: మాజీ విదేశాంగమంత్రి హామీదుల్ హక్ చౌదరి తూర్పుపాకిస్తాన్ మాజీముఖ్యమంత్రులు నూరుల్ అమీన్, అతావుల్ రహమాన్‌ఖాన్, అబుహుసేన్ సర్కార్, పాక్‌ఖాన్‌సెంట్లీ మాజీ సభ్యుడు మహమూద్‌అలీ, మాజీ మంత్రి సయ్యద్ అజీజుల్ హక్, దాదూమియాగా ప్రఖ్యాతి చెందిన మొహమ్మదుద్దీన్.

విచారణ లేకుండా నిర్బంధింపబడిన వారందరి విడుదలవల్ల ప్రస్తుత దేశార్థిక రాజకీయ పరిస్థితులు బాగుపడగలవని వీరు తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

బొంబాయి హైకోర్టు శతాబ్ది ఉత్సవాలు

పేరు మార్చనక్కరలేదని శ్రీ బి.పి. సిన్హా

బొంబాయి, ఏప్రిల్ 15

సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ శ్రీ బి. పి. సిన్హా నిన్న బొంబాయి హైకోర్టు శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తూ ప్రాచీనముగా వస్తున్న బొంబాయి హైకోర్టు పేరును యిప్పుడు మహారాష్ట్ర హైకోర్టుగా మార్చవలసిన అవసరం లేదన్నారు. ఒకవేళ అలా హైకోర్టుపేరు మార్చాలని ప్రయత్నించడం సరైన ఉద్దేశం కాలోదనికూడా ఆయన హెచ్చరించారు.

ఈ బొంబాయి హైకోర్టు శతాబ్ది ఉత్సవాలు మూడురోజులు జరుగుతాయి.

ఉపఎన్నికలో శ్రీ నిజలింగప్ప పోటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు

మహత్తరాభివృద్ధి పథకాలతో ముందంజ వేస్తున్న సెంట్రల్ రైల్వే

భారతదేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక రంగము ముందంజ వేయుటకు రవాణా మరియు రాకపోకలు అత్యంత ప్రధాన పాత్ర వహించుచున్నవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రవాణా రాకపోకలకు ప్రజాహిత కార్యక్రమాలకు మొత్తము రూపాయలు 4 500 కోట్లకు(షుమారు 28 0/0) రు. 1 260 కోట్లు కేటాయించబడినది. దేశముయొక్క ఆర్థిక పరిస్థితి పృష్ట్యా రైల్వేల పరిస్థితి పేర్కొనుచు రవాణా రాకపోకల కొరకు మొత్తం కేటాయింపులో (షుమారు 89 0/0) రు. 1.121 5 కోట్లు రైల్వేలకు కేటాయించనైనది.

1961 ఆగస్టు నెలలో పార్లమెంటుకు సమర్పించబడియున్న తృతీయ ప్రణాళికలో, రవాణా, రాకపోకలకు తృతీయ ప్రణాళిక మొత్తంలో షుమారు 20 0/0 – రు. 1,486 కోట్లు, రైల్వేల కొరకు 96 0/0 అనగా రు. 1,825 కోట్లు కేటాయించబడియున్నది. ఈ చర్యవల్ల దేశీయ ప్రణాళిక, ఆర్థిక రంగములలో రైల్వేలకు అత్యంత ప్రాధాన్యము గా గుర్తించనైనది. కొత్తగు మరియు గుడ్స్ షెడ్లకు 235 మిలియన్ టన్నుల నుండి 255 మిలియన్ టన్నులకు అభివృద్ధి చేయుటకుగాను మరో 195 కోట్లు కేటాయింపునకు రైల్వే వారు ఫైనాన్సింగ్ కమిషన్‌ను సంప్రదించినట్లున్నారు.

భారతీయ రైల్వేలన్నిటిలోకి సెంట్రల్ రైల్వే ప్రముఖ స్థానాన్ని క్రమించియున్నదనుట అతిశయోక్తి కాదు. ముఖ్యంగా భారతీయ రైల్వేలన్నిటిలోను, బొంబాయినుండి ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, అలహాబాద్, పూనా మున్నగు ప్రధాన కేంద్రముల నుండి దీనిలోనివే. దీని కేంద్ర స్థానం ఇండియన్ రైల్వేల యొక్క 4 ముఖ్యమైన పాయింట్లు ఇదిగలిగి యున్నది.

పెంచివ్యాలీ, సింగరేణి కాలరీస్ నుండి ముఖ్యమైన రవాణా భాగమును సెంట్రల్ రైల్వే తీసికొని పోవుట ఒక ముఖ్యాంశమైకూడా వున్నది. రైల్వే మంత్రాంగము వారు ఇండియన్ రైల్వేల అన్నింటికి ద్వితీయ ప్రణాళిక యొక్క (1960 – 61) గత సంవత్సరంలోని 164 మిలియన్ టన్నుల వస్తూత్పత్తిని తృతీయ ప్రణాళికాంతమునకు 255 మిలియన్ టన్నుల వుత్పత్తికి

శ్రీ వి. ఎస్. సాఠే
(చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే)

హెచ్చించుటకు గాను అంచనా వేయబడియున్నది. దేశములోని కీలకభాగములో ముఖ్యమైన లైను సెంట్రల్ రైల్వేకు చెందియున్నది కాన దీనిలో గొప్ప అభివృద్ధి అవసరమై యున్నది. తృతీయ ప్రణాళికలో ఇండియన్ రైల్వేలకు కేటాయించబడిన మొత్తము రు. 1.825 కోట్లనుండి షుమారు 1/0 0/0 – అనగా రు. 187 5 కోట్లు వర్తిస్తుతం సెంట్రల్ రైల్వేకు ప్రతిపాదించబడి యున్నది. కొత్తగు రవాణా పరిస్థితి చాల ఎక్కువగా యున్నందున ద్వితీయ ప్రణాళికాంతము అఖరులో గల 54 15 మిలియన్ టన్నుల తృతీయ ప్రణాళికాంతమునకు 10ర మిలియన్ టన్నులకు అభివృద్ధిచేయుట సెంట్రల్ రైల్వేకు వర్తిధాన సమస్యయై వున్నది. బెంగాల్, బీహార్, సెంట్రల్ ఇండియా బొగ్గు గనులలో ముఖ్యమైన అభివృద్ధి చేయవలసియున్నది. కావున సెంట్రల్ రైల్వే మార్గములను అభివృద్ధిచేయుట అవశ్యము బెంగాల్, బీహార్, సెంట్రల్ ఇండియా బొగ్గుగనులనుండి కట్టె దక్షిణమునకు బొగ్గు సరఫరా అభివృద్ధిచేయవలసియున్నందునకట్టె- జబల్‌పూర్, మరియు జబల్‌పూర్ – ఇటార్సి సెక్షనులపై రవాణాఅభివృద్ధి చర్యలు తీసుకొనవలసి యున్నది. ద్వితీయ ప్రణాళికాంతమునకు గల 9 46 మిలియన్ టన్నులను తృతీయ ప్రణాళికాంతమునకు 6 4 మిలియన్ టన్నులకు అభివృద్ధిచేయవలసియున్నందున పెంచి మరియు లాంబా వ్యాలీ బొగ్గుగనుల ప్రాంతముల కూడా అభివృద్ధి చేయవలసి యున్నది. పెంచి వ్యాలీనుండి, బొంబాయి అహమ్మదాబాద్ ప్రాంతములకు బొగ్గు రవాణా ఎక్కువగా వున్నందున ఆమ్లా-ఇటారీ, జాన్నాడ్డి యో – అమ్లా శాఖల యొక్క మార్గములను కూడా శక్తివంతముగా చేయవలసియున్నది.

సింగరేణి గ్రూప్ కాలరీలలోని బొగ్గు ఉత్పత్తిని ప్రస్తుతం గల 2.7 మిలియన్‌ల నుండి షుమారు 6 మిలియన్‌లకు అభివృద్ధిచేయవలసి యున్నందున, కాజీపేట - విశాఖపట్నం – డోర్నకల్ విజయవాడల సెక్షన్‌లలో బొగ్గు రవాణా అభివృద్ధి చేయ వలసి వచ్చుచున్నది.

పైశాఖలలోని రైల్వేమార్గంలు తగినంత అభివృద్ధిపొందియున్నవి మరియు వీటి అభివృద్ధి పనులు తృతీయ ప్రణాళికలో సెంట్రల్ రైల్వేయొక్క గురుతర బాధ్యతలై యున్నవి.

తృతీయ ప్రణాళికలో మంజూరి

తృతీయ ప్రణాళికలో భాగమైయున్న మార్గములయొక్క శక్తివంతమైన పనులు, రైల్వేలలో ముఖ్యముగా కలిగియున్నట్టి ఇతర వివిధాంశములను తృతీయ ప్రణాళికలోచేర్చబడియున్నవి. ద్వితీయ ప్రణాళికలో తీసుకోబడియున్నట్టి ట్రాక్ రిహాబిలిటేషన్ కార్యక్రమములు ఇకముందు అభివృద్ధి చేయబడును పనిచేయుటలో అత్యంత సురక్షితము చేయుటకుగాను వివిధస్టేషనులలో అభివృద్ధిచేసి. అదు వాతన సిగ్నలింగ్ మరియు ఇంటర్ లాకింగ్ పద్ధతులు ప్రవేశపెట్టబడును

సెంట్రల్ రైల్వే తృతీయ ప్రణాళికలో ఎక్కువ రవాణాలుగలశాఖల్లో విద్యుత్ ఏర్పాట్లు నూతన మార్గముల నిర్మాణము, శాఖరీ మార్గములు, ఉద్యోగుల నివాసగృహములుమరియు సంక్షేమ సౌకర్యములు, ప్రయాణీకుల సౌకర్యములు మొదలగు అంశములు చేర్చబడి యున్నవి.

తృతీయ ప్రణాళికలో సెంట్రల్ రైల్వేకు మంజూరయిన రు. 187 55 కోట్లను దిగువ జాబితా ప్రకారము కేటాయించనైనది.

	రూపాయలు కోట్లలో
(ఎ) ట్రాక్ రిహాబిలిటేషన్	29 00 (అసలు)
(బి) సిగ్నల్ అండ్ రక్షణపనులు	8.15
(సి) విద్యుత్ ఏర్పాట్లు	12.28
(డి) డబ్లింగ్స్	40 00
(ఇ) ఇతర లైన్ సామర్థ్యపు పనులు	17.88
(ఎఫ్) కొత్త మార్గములు	5.18
(జి) క్వార్టర్స్ అండ్ ఉద్యోగుల సంక్షేమం	8 28
(హెచ్) ప్రయాణీకుల సౌకర్యములు	2 20
(ఐ) ఇతర పనులు	15.18
మొత్తం	187 55

ట్రాక్ రిహాబిలిటేషన్

ద్వితీయ ప్రణాళికలోతీసుకోబడిన ట్రాక్ రిహాబిలిటేషన్ కార్యక్రమమును తృతీయ ప్రణాళికలోనికి చేర్చి బ్రాడ్‌గేజిలో 670 మైళ్ళు మీటర్ గేజిలో 125 మైళ్ళ ట్రాక్‌పని పూర్తి చేయవలసియున్నది. ఈ మొత్తం పనులకుగాను రు 29.0 కోట్లు కేటాయించనైనది. ఈరిహాబిలిటేషన్ కార్యక్రమమువల్ల తిరిగి చేర్చబడిన కార్యక్రమంలో జాయింట్లు బాగా అభివృద్ధిపొంది. రవాణాలు మరింత లతంగా జరుగును దీనివల్ల ప్రస్తుతంగ 900 మైళ్లు, మరియు కొత్తడబుల్ మార్గములు 850 మైళ్ళు తృతీయ ప్రణాళికాంతమునకు బాగా నిర్మింపబడుతవి.

సిగ్నల్, రక్షణ పనులు

తృతీయ ప్రణాళికలో రు. 8.15 కోట్లు సిగ్నల్ మరియు రక్షణపనులకు కేటాయించబడినవి ప్రస్తుతంగం సిగ్నలింగ్‌ల స్థానే కొత్తవి ఏర్పాటు



జబల్పూరు - మదన్ మహల్ మధ్య కొత్తగా డబుల్ లైన్ సెక్షన్ యీ సంవత్సరం ఫిబ్రవరి 9 న ట్రాఫిక్‌కై తెరువబడింది.

చేయుట, ఇంటర్ లాక్ పరికరములు, ఆటో మ్యాటిక్ బ్లాక్ సిగ్నలింగ్ ఏర్పాట్లు ఎస్. అండ్ టి వర్కుషాపుల విస్తరించి. అభివృద్ధి చేయుట మరియు అభివృద్ధి విధమైన టెలికమ్యూనికేషన్ల ఏర్పాటు చేయుట వీటి మిథోల్డింగ్ చేశము.

విద్యుత్ సౌకర్యములు

ఇగత్‌పురి భుసావల్ మధ్యగల 190 మైళ్ళు, ఇగత్‌పురి వండ్‌గాంల మధ్యన 88 రైళ్ళు, వండ్‌గాం-భుసావల్ మధ్యన 88 5 రైళ్ళకు విద్యుత్ సౌకర్యములు. ఈశాఖలో విద్యుత్ సౌకర్యములు లేని యెడల ఇన్నిరైళ్ళు ప్రవేశపెట్టుటకు వీలు పడదు. ఇగత్‌పురి-భుసావల్ మధ్య 191 మైళ్ళకు విద్యుత్ సౌకర్యములకుగాను రు 15.88 కోట్లు అంచనా వేయనైనది.

కొత్త డబుల్ మార్గములు

తృతీయ ప్రణాళికలో ముఖ్యంగా కొత్తడబుల్ మార్గములు ఇతర మార్గపు పనులు గలవు. దిగువ పేర్కొనబడిన శాఖలు డబ్లింగ్ చేయబడును.

శాఖ	మైళ్ళలోపొడవు	అంచనాఖరీదు కోట్లలో
కట్నీ-ఝుంరీ (పూర్తి డబ్లింగ్)	10-64	0-65
కట్నీ-జబల్‌పూర్ (,,)	56-75	8-77
జబల్‌పూర్-ఇటార్సి (కొంతభాగం డబ్లింగ్)	71-50	6-22
ఇటార్సీ-భూపాల్ (" ")	48-75	8-47
అమ్లా-ఇటార్సి (" ")	24-00	8-14
బల్హార్షా-కాజీపేట్ (" ")	16-75	1-78
సికింద్రాబాద్-కాజీపేట (" ")	45-00	4-44
డోర్నకల్-విజయవాడ (పూర్తి డబ్లింగ్)	77-50	8-87
ఝాన్సీ-ఆగ్రా(కొంతభాగం ,,)	25-00	8-00
బినా-భూపాల్ (మిగతాభాగం ,,)	47-57	4-75
బినా-ఝాన్సీ (కొంతభాగం ")	5-25	0-50
ఆగ్రా-మథుర (" ")	6-25	0-60
మొత్తం	429-96	40-64

డబ్లింగ్ కార్యక్రమంలో ద్వితీయప్రణాళికలో ముందుగా తీసుకొన్న చర్య

కొన్గు, ఇతర రవాణాల అభివృద్ధికై తీసుకోబడిన ముఖ్యోద్దేశము వల్ల అదనపు మార్గమునకు ఎక్కువ ప్రాధాన్యతకు డబ్లింగ్ పనుల నిర్వహణకై అత్యంత జాగ్రతతో అంచనా చేయబడియున్నవి. తృతీయ ప్రణాళికలో ప్రథమంలోనే అదనపు శక్తి కావలసిన కొన్ని శాఖలలో పనుల ప్రారంభించుటకు ద్వితీయ ప్రణాళిక గతసంవత్సరంలో ముందుగానే చర్యలు గైకొనబడినవి భూపాల్-ఇటార్సి శాఖలో భూపాల్. మిస్రాద్, ఇటార్సీ-హోషంగాబాద్ మరియు ఇటార్సీ - జబల్‌పూర్ శాఖలో జబల్‌పూర్ - మదన్‌మహల్ మధ్యన డోర్నకల్-విజయవాడశాఖలో ఎర్రుపాలెం-విజయవాడలమధ్యన మొత్తం 46 మైళ్ళ డబ్లింగుకు రు. 4-5 కోట్లు అంచనా వేయబడి అర్జంటు పద్ధతిలో -ని ప్రారంభించబడి యున్నది.

తృతీయ ప్రణాళిక- అత్యవసర పనులు

తృతీయప్రణాళిక మొదటి ఆర్థిక సంవత్సరం 1962 మార్చి ఆఖరువరకు ఇటార్సి-జబల్‌పూర్ శాఖలోఇటార్సీ-గుర్-మదన్‌మహల్-కెహార్ ఘాట్, జబల్‌పూర్-కట్నీశాఖలో స్లీమనాబాద్‌కట్నీమధ్యనడోర్నకల్ విజయవాడ శాఖలో డోర్నకల్-ఖమ్మంల మధ్యన, సికింద్రాబాదు- కాజీపేట శాఖలో సికింద్రాబాదు-పీడీనగర్, భువనగిరి-పెంబర్తి, పెంద్యాల-కాజీపేటలమధ్యన 91 మైళ్ల డబ్లింగుకు అంచనా రు 8-25కోట్లతో పనిప్రారంభించబడి యున్నది మరియు కొద్ది సంవత్సరములలో ఈ మార్గములలో గుడ్స్‌రవాణాలు ప్రారంభించబడును.

1962-68లో బాటిల్ నెక్ పనులు

పైనవివరింపబడిన ప్రకారంతృతీయ ప్రణాళికలో మొత్తం డబ్లింగుపనులు 1962-68 సంవత్సరంలోపూర్తి చేయుట పెద్ద బ్రిడ్జిల యొక్క "బాటిల్ నెక్" పనుల అత్యవసర పద్ధతులలో ప్రారంభించుటకుగాను తగిన ముఖ్యమైనచర్య గైకొనబడినవి. చిన్న బ్రిడ్జిల ఏర్పాట్లు కూడా ఇకముందుతీసుకోబడును. ఇటార్సీ-జబల్‌పూర్, ఖమ్మం-ఎర్రుపాలెం మరియుఇటార్సీ- భూపాల్ మధ్యన ముఖ్యమైన బ్రిడ్జిల నిర్మాణము మరియుబాటిల్ నెక్ పనులనిర్వహణకుగాను అర్జన్సీ సర్టిఫికెట్లపై-సుమారు రు 176 లక్షలు మంజూరయినవి.

కొత్త రైలు మార్గాలు

సెంట్రల్ రైల్వే తృతీయ ప్రణాళికలో పాన్వల్ నుండి- ఉరన్ బ్రాంచి లైనుతో దివ-అప్పలమధ్యన (48 మైళ్ల పొడవు) బ్రాడ్‌గేజి కొత్తమార్గము హిర్దాగర్-చాముయ (6 మయిళ్ళు) పరాసీయా-సిర్గోర (9 మైళ్లు)లమధ్యన శాఖరీ మార్గముల ఏర్పాట్లు కూడా గలవు.

కొంకణ్ రైల్వే ప్రథమదశ

దివా-పాన్వల్, -ఉరన్-అప్పరైల్వేలు కొంకణ్ రైల్వే ప్రారంభమునకు ముఖ్యమైన ప్రాజెక్టులని తెలియుచున్నది. ఈ రైల్వేప్రాజెక్టు నిర్మాణమునకు 1-2-1962న రైల్వేల మంత్రిచే ప్రారంభోత్సవము జరుపబడినది దేశంలోని అనభివృద్ధి ప్రాంతమయిన యీ ప్రదేశములో పారిశ్రామికాభివృద్ధికి మాతనశకమేర్పడి కొంకణ్ ప్రజల చిరకాల వాంఛలు ఫలించుసమయమానన్న మైనది.అప్పవద్దకు. 16కోట్లతో ఆర్గానిక్ కెమికల్స్ ఇంటర్ మీడియట్స్ ప్లాంట్లు ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకొనియున్నది.

కొంకణ్ ప్రాంతంయొక్కకొలాబ, రత్నగిరిజిల్లాలుఎక్కువగాపశ్చిమము-పశ్చిమఘాట్ల మధ్యన అరేబియన్ సముద్రము ఆవరించి సన్నని మార్గములు కలిగియున్నవి. అనేకమైన నీటి పాయలవల్ల మార్గములు, పశ్చిమ ఘాట్ల నుండి అన్ని వైపులకు అనేక మార్గములు గలవు.

నూతన రైలుమార్గముల నిర్మాణములో అనేకమైన బ్రిడ్జిలు, రాళ్ళను తొలుచుట, పెద్ద పెద్ద కట్టలు కట్టుట మొదలగు పెద్దపనులునిర్వహించవలసి వచ్చుచున్నది. సెంట్రల్ రైల్వేలో కాంక్రీటు గర్డర్ల నుపయోగించుట ఇదే ప్రథమము.

ప్రాజెక్టు నిర్మాణమునకు రు. 89కి లక్షలు అంచనా వేయబడి పనులు పూర్తగుటకు రెండు సంవత్సరములు పట్టును

శాఖరీ మార్గములు

హిర్దాగర్, చాముయ (6మైళ్ళు) పరాసియ-సిర్గోర (9 మైళ్ళు) శాఖరీ మార్గముల ప్రతిపాదనలు పరిశీలించబడుచున్నవి ఈ మార్గములను సత్పురా కొండలపైన నిర్మించుటకు సొరంగములు తొలుచు పెద్దవని, పెద్ద కట్టలు, వాడిక్షు నిర్మించవలసి యున్నది. రైల్వేలోర్డుచే మంజూరు కావలసిన ప్రతిపాదనలు పరిశీలించబడుచున్నవి. ఈ మార్గములు పూర్తయినప్పుడు ఈ మార్గముల నిర్మాణమునకు ఇంజనీరింగ్ సర్వేలు కొద్ది రోజులలో తీసుకోబడును. వీటిఅంచనా షుమారు రు 1.5 కోట్లు.

ఉద్యోగుల గృహములు- సంక్షేమపు పనులు

తృతీయ ప్రణాళికా కాలములో 7,780యూనిట్ల నూతన గృహములు అంచనా రు. 5.4 కోట్ల ఖరీదుకు నిర్మించబడును. సాంస్కృతిక సంస్థలు స్పోర్ట్స్‌స్టేడియమ్‌లు, విశ్రాంతి గృహములు, హాస్టల్స్, విశ్రామ కేంద్రములు హాస్పిటల్స్, కోఆపరేటివ్ సంస్థలు, క్యాంటీన్‌లు మున్నగు ఏర్పాట్లు చేయబడును.

ప్రయాణీకుల సౌకర్యములు

ప్రథమ ప్రణాళికలో ప్రారంభించి. ద్వితీయ ప్రణాళికలో అభివృద్ధి చెందియున్నట్టి రైలు ప్రయాణీకుల సౌకర్యముల కార్యక్రమములను తృతీయ ప్రణాళికలోకూడా కొనసాగించుటకు ఏర్పాట్లు గలవు. వీటిలో నూతన విశ్రాంతి హాల్స్, ప్లాట్‌ఫారములు, ఓవర్ బ్రిడ్జీలు, స్టేషనులకు పోవుదారులు మార్గములు, నీటి సౌకర్యములు, బుకింగ్ సౌకర్యముల ఏర్పాట్లు అన్నియు చేయుటకు తృతీయ ప్రణాళికలో రు. 2.2 కోట్లు కేటాయించబడియున్నవి.

తృతీయ ప్రణాళికా కాలములో ప్రజాహిత కార్యక్రమాల అభివృద్ధికి సెంట్రల్ రైల్వే వారు తయారు చేసిన యీ సమూహ పథకములుఅతిముఖ్యమైయున్నవి.సురక్షితమైనరవాణాసౌకర్యములకుగాను యీ పథకములు అతిశ్రద్ధానక్తులతో పరిశీలించబడియున్నవి.ఉన్నతస్థాయిలో రవాణాలనిర్వహించుటకుగాను శక్తివంతమయిన మార్గపువసతుల యేర్పాట్లకు సెంట్రల్ రైల్వే వారు గురుతరమైన బాధ్యతలు వహించియున్నారు. ఇళ్ళమ యేస్థిరులనుబట్టి అభివృద్ధి కావలసియున్న ప్రాంతములలో ప్రజాహితావసరముల గుర్తించి నూతన రైలు మార్గములు వేయుటఉద్యోగులనివాసగృహములు, సంక్షేమ సాధనలు, విస్తృత ఏర్పాట్లు చేయబడును.

తృతీయ ప్రణాళికాంతమునకు దేశీయ పారిశ్రామిక, ఆర్థిక రంగములలో కావలసిన పురోభివృద్ధికి రైల్వే వారు తగినంత కృషిచేసి. ప్రజల అత్యవసర సౌకర్యముల ఏర్పాట్లు చేయగలరు.

గిర్జ్ హోటల్ నదిలో దొంగతనం

హైదరాబాదు, ఏప్రిల్ 16

రిట్జ్ హోటల్ [illegible] శాఖం దొంగ శాఖను [illegible] తీసి [illegible] హోటల్ మేనేజిమెంటు వారు పోలీసులకు విర్యాదు చేశారు. ఒక్కముఖ సంస్థ ప్రతినిధి ఒకరు హైదరాబాదు [illegible] రోజులక్రితం [illegible] రైలుకి వెళ్ళుతూ తన గదిని శాఖంచేసి వెళ్ళారు తిరిగి వచ్చేసరికి [illegible] ఆయన [illegible] పక్కన వగులగొట్టబడి ఉంది [illegible] కెమెరా, వస్త్రాలు పోయాయని

గౌరీ కాఫీ బిళ్ళలు మీకు తెలుసా!

మీరు రుచికరము, చిక్కదనముగల కాఫీ తయారు చేయదలచే యెడల అతిసౌకర్యమంచి ఫలితమునిచ్చు మాగౌరీ కాఫీ బిళ్ళల వాడండి. ప్రతి ప్యాకెట్ 18 బిళ్ళలు కలిగి తక్కువ ధరకు లభించును, అన్ని కిరాణా దుకాణములల్లో బిళ్ల ఒకటికి 0-05 న. పై.లచొప్పున దొరుకును

ప్రతినిధులు లేని పట్టణములు, ప్రదేశములలో హోల్‌సేల్ డీలర్లు, ఏజంట్లు కావలెను. వివరములకు సంప్రదించండి:-

సూర్యహోన్ టీ సప్లయింగ్ కంపెనీ డిపో
4004 మారుతీ వీధి, సికింద్రాబాద్
ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

ప్రకటన

హైదరాబాదు వాటర్ వర్క్సు డివిజన్‌నందు మీటరు రీడరు, ఉద్యోగముకొరకు యీ క్రింద వివరించిన నిబంధనల ప్రకారము అప్లికేషన్లు తీసుకొనబడును.

(1) వేతనము: రూ. 50-3-92-4-120 మరియు మామూలుఅలవెన్సులు.

(2) విద్యార్హతలు: హెచ్. యస్. సి. లేక దానికి సమానమయినది.

(3) వయస్సు: ది 1-7-1932 న వయస్సు 18 సంవత్సరాలకు తక్కువ 21 సంవత్సరాలకు ఎక్కువ ఉండరాదు.

గమనిక: షెడ్యూలు తరగతి, షెడ్యూలు కులము, వెనుకబడిన తరగతుల అభ్యర్థుల విషయమున వయోపరిమితి 5 సంవత్సరాలకు తగ్గించబడును.

(4) ఇందుకు నిర్ణీతమయిన అప్లికేషను ఫారములు సూపరింటెండింగు ఇంజనీరు హెడ్ క్వార్టర్సు కార్యాలయము, హైదరాబాదునందు సరియైన ఖరీదు చెల్లించి పొందగలరు. అప్లికేషను ఫారములు చీఫ్ ఇంజనీరు బిల్డింగ్సు హయిదరాబాదుకు పంపవలెను.

(5) తెలంగాణాయందు ఉండు ముల్కీలు మాత్రమే పై ఉద్యోగమునకు అర్హులు.

(6) చీఫ్ ఇంజనీరు బిల్డింగ్స్ కార్యాలయమునకు అప్లికేషన్లు పంపు ఆఖరు తేది 11-5-1962.

(7) పై ఉద్యోగము కాంట్రాక్టుపరికము.

(8) పై ఉద్యోగమునకు నిర్ణయించబడిన అభ్యర్థులు మీటరు రీడరు పనియందు తగి తర్ఫీదు పొందిన పిదప కాము 8 సంవత్సరాలకు ఉద్యోగము చేయగలమని బాండు వ్రాసి యివ్వగలరు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ (పి. డబ్ల్యు. డి)
హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్.



రాకపోకలు

సీఎం పాలనలో విద్యాశాఖ మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి 1962 ఏప్రిల్ 18 వ తేదీన సా॥ 5-45 గంటలకు రైలుదేరి పోచంపల్లి వెళ్లారు. అక్కడినుండి జాలూరు వెళ్ళి, అదేరోజు రాత్రి 10 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు. ఏప్రిల్ 19 వ తేదీన సా॥ 4-00 గంటలకు రైలుదేరి గోనపల్లి, ఇబ్రాహీంనగర్ లకు వెళ్ళి, అదేరోజు రాత్రి 11-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 44:2

హైద్రాబాద్, ఏప్రిల్ 14
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్కులు బియ్యం	55-00 58-00
గుజ్జలు	59-00 60-00
నెం. 19 నెంబర్లు	56-00 59-00
దొడ్డు బియ్యం	52-00 55-00
గర్కులు	55-00 56-00
వానకరాంలు	57-00 60-00
బంగారు తీగెలు	78-00 80-00
గొట్టెబియ్యం	47-00 50-00
24 నెంబర్లు	64-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	62-00 68-00
కొత్త సాంబర్లు	62-00 72-00
పాత సాంబర్లు	78-00 98-00
కుసుమ బియ్యం	56-00 57-00
పచ్చజొన్నలు	86-00 87-75
చట్టి జొన్నలు	88-00 89-00
తెల్లజొన్నలు	48-00 46-50
పసుపు	128-00 129-00
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	86-00 89 50
మినుములు	65-00 71 00
పెసగలు	41-00 48-00
పెసలు	47-00 50-00
ఉలవలు	26-50 80-00
వెల్లం	82-00 40-00
మిరపకాయలు	120-00 190-00
చింతపండు	64-00 90-00
పుల్లిగడ్డ	7-00 10-00
యెల్లిగడ్డ	72-00 88-00
తెల్లమువ్వులు	114-00 188-00
ఆముదాలు	62-00 68-00
ధనియాలు	68-00 67-00
కుసుమలు	50-00 58-25
ఇలాతిపల్కు పెద్దది	100-00 105-00
ఇలాతిపల్కు నం॥ 18	75-00 82-00
బిన్నీ గోధుమలు	56-00 64-00
శర్బతి గోధుమలు	68-00 69-00
పత్తిగింజలు	58.00 87.00
కందిపప్పు పెద్దది	59-00 61-00
కందిపప్పు చిన్నది.	50-00 52-00
పెసగపప్పు	50-00 58-00
మినుపపప్పు	91-00 98-00
పెసరపప్పు	68-00 70-00
వెల్కమ్ పౌడర్ 10 కిలో	18-50 18-62
శెనగపిండి	22-50 22-62
అనుములు	86-00 48-00

వివాహములకు మరియు పండుగలకు
నూతన స్టాకు వచ్చింది!
చేనేత చీరెలు, బనారస్, బెంగ్లూర్, కంచి చీరెలు,
ఫ్యాన్సీ దుస్తులు, రేయాన్ బుష్‌షర్టింగ్.
దయచేయండి:
ఎం.ఆర్.సంఘి (క్లాత్ మర్చంట్)
పత్తర్‌గట్టి - ఫోన్: 4947 - హైద్రాబాద్
అందముగా ధరించుటకు అనునాతన కేంద్రం
(A A)

2 వ వారం
రిలెన్ డ్యూటీ ప్రొడక్షన్స్:
ఆమ్రపాలి
తా: రాజ్‌కపూర్, పద్మిని, నంద, అభి.
సంగీతం: శంకర్ జైకిషన్.
వసంత్ - హైద్రాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-45 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30.
తీరంగాజ్ - గుల్బర్గా
— అన్నపూర్ణా విడుదల.

18 వ సంయుక్త వారం
జగపతి పిక్చర్స్:
ఆరాధన
కమల్ హైద్రాబాద్ సెలెక్టు బొల్లారం.
2 ఆటలు: 6-0 9-30
హనుమాన్ - మహబూబ్‌నగర్ ప్రభాత్ - ఖమ్మంమెట్టు
— వాణి రిలీజ్

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd. Golkonda PrintingPress Hyderabad A.P.

నగర వార్తలు

జమిస్తాన్‌పురా ఉపయెన్నికకు శ్రీమతి జోషీని నిర్ణయించాలని అభ్యర్థన

శ్రీ వెంకటామయ్య జోషీ నిర్యాణము లయినందున ముస్సివల్ ఉపయెన్నికలు జమిస్తాన్‌పూర్ నియోజకవర్గమునందు జరుగవలసియున్నవి. ఉపయెన్నికకు శ్రీమతి జోషీగారికి కాంగ్రెసు అవకాశము కలుగజేసి తోడ్పడాలి.

శ్రీమతి జోషీగారిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించిన ఆమె యేకగ్రీవ యెన్నికకు తోడ్పడగలమని కొందరు ఉస్మానియా ముఖులు ఒక పత్రికా ప్రకటనచేశారు.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ కార్యవర్గం

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ మాతన అధ్యక్షులుగా శ్రీ హెచ్. టి. లారెన్సు యెన్నికైనారు కార్యవర్గానికి యీ క్రిందివారు ఎన్నికైనారు కార్యదర్శి హెచ్. రంగాచారి, కోశాధికారి శ్రీ ఎస్.ఎస్. రఘుపాదన్ రావు. సభ్యులు; శ్రీయుతులు పి. వి. గోపాల్, గణేశన్, వి. బాలసుబ్రహ్మణ్యం, డి. వి. మిత్రా, ఎ. మార్తాండరావు, ఇ. డి సోలమన్.

గ్రామోద్యోగుల మహాసభలు వాయిదా

కాకినాడ ఏప్రిల్ 14

తూర్పు గోదావరిజిల్లా గ్రామోద్యోగులసంఘం లోగడ తీర్మానించిన ప్రకారం యీనెల 14, 15 తేదీలలో జిల్లా రాష్ట్రసంఘముల మహాజన సభలు కాకినాడలో జరుపబడవలసి వున్నది కాని కొన్ని కారణాంతరములవల్ల ఆ సభలు వాయిదా వేయబడినవి. తిరిగి ఎపుడు ఏర్పాటు చేయదేది సభలములో తెలియచేయబడును గనుక యావన్మంది గ్రామోద్యోగ సోదరులు ఈ మార్పును గమనించాలని ఒక పత్రికా ప్రకటన తెలియబడింది.

భారత దేశంలో బ్రిటిష్ విద్యార్థుల పురావస్తు పరిశోధన

జయపూర్, ఏప్రిల్ 15

బ్రిస్టల్‌లోని రాయల్ వెస్టు ఆఫ్ ఇంగ్లండ్ అకాడమీ స్కూల్ ఆఫ్ ఆర్కెటెక్చర్‌కు చెందిన 7 గురు విద్యార్థులు భారత దేశానికి ఆఫ్‌గనిస్థాన్ మీదుగావచ్చి జయపూర్ చేరువలోని అంబర్ కోట విశేషాలను వివరంగా పరిశీలించనున్నారు. 19 సంవత్సరాల వయస్సువాడైన స్టూ అరుహాగ్లెట్ నాయకత్వాన జూన్ మొదటి తేదీన ఈ యాత్ర ప్రారంభమవుతుంది.



హైద్రాబాద్-ఎ

మంగళవారం ఏప్రిల్ 17

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం గారడివాడు వాస్వరచన, వింతలు - విశేషాలు, సినీ గీతి, 1-00 గ్యాసి, బృందము; భజన్ 1-15 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 1-30 వాద్య గోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వివలె, 2-10 ఉ-వా, 2.20 హైద్రాబాద్ వివలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని వెంటబడిన మంచి కథానిక రచన: ఇల్లిందల సరస్వతీదేవి 6-30 నగరవాణి, కుటుంబగౌరవము నాటిక రచన: నాయని సుబ్బారావు లలిత్ సంగీత్, 7-00 తె-వా, 7-15 మరాటీశ్రోతలకు, 7-30 సుగంధసంగీత్ అంజలీలోస్, బ్రహ్మదేవ్ నరైన్‌సింగ్ 7-45 రేడియో వార్తావాహిని 7.55 విరామ సంగీతము, 8-00 హిందీ భావనా ఏక్ పాత్ర: అతిథి సే వా మేరా (హిందీ), 8-10 విరామసంగీతము, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతము, 8-30 సుగీత త్రిమూర్తుల కృతులు, వి. ఆర్. కనకదుర్గ పాటాల సావిత్రి దేవి, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగంధసంగీత్, 9-45 అలీఅక్బర్ ఖాన్: సరోద్ 10-00 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 తె. రాజలక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6.30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 లయ విన్యాసం: ఖండబతి జంపెశాళం, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 తె. రాజలక్ష్మి 9 30 హరికథా కాలక్షేపం, ముట్నూరి యజ్ఞనారాయణ శర్మ భాగవతర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

867.1 మీ (340 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, లక్ష్మీనరసింహ స్తోత్రం, 6 55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వెలది సుబ్బారావు: వేణువు, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 పేరంటం, స్త్రీలకు, మీరుకోరిన పాట, ఆడగండి చెప్తాం, శ్రోతల ఉత్తరాలు మంగళం, 1-30 మధుర మణి అయ్యర్ 1.50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ గీతం, విశేషాలేమిటో చెయండి నల్ల విన్న పాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, ప్రత్యుత్తర వేదిక సర్దుయి నివెంక మిశ్రమ నేద్యము అంటే ఏమిటి? సంభాషణ, మిశ్రమ నెద్యమువల్ల కలుగు ప్రయోజనములు సంభాషణ, 7-45 రేడియో వార్తా వాహిని, 8-00 వెలది సుబ్బారావు: వేణువు 8-30 ఉభయ కుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8 45 ఫిల్మ్ సంగీతము, 9-00 ఆం-వా, 9-15 ముసిం సుబ్రహ్మణ్య అయ్యర్, 9-30 హరి. భ. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కార్పొరేషన్ వర్క్స్ స్పెషల్ కమిటీ సంతాప ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 16

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వర్క్స్ స్పెషల్ కమిటీ డాక్టర్ ఎం. విశ్వేశ్వరయ్య మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ కమిటీ వీరికి గౌరవసూచకంగా రెండు నిముషాల మౌనాన్ని పాటించింది.

పూర్తిగా పడవాతంతో పడిఉన్నారు కూడా. టెలిఫోన్‌లు, టైపు రైటర్లు వాడడానికి వీలయిన "పోస్సం" అను యంత్రిక పద్ధతిని రెడివాల్డు జి. మాలింగుఅను వాతడు కనిపెట్టాడు. మంచంలో పడిఉన్న పడవాత పీడితుడు తనపై నఆమర్చబడిఉన్న కోడ్‌నుచూస్తూతననోటిలోఉన్న ట్యూబుద్వారా పరికరాలన్నిటిని కంట్రోల్ చేస్తుంటాడు.

మోజంజాహీ మార్కెట్ వద్ద ఆటోమాటిక్ రోడ్ సిగ్నల్స్

అవి పనిచేసే పద్ధతిపై శకటాల చోదకులకు వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 15

మోజంజాహీ మార్కెట్ చౌరాస్తాలో ఆటోమాటిక్ రోడ్ సిగ్నల్స్ ఏర్పాటు జరిగి, అవి మరో రెండు మూడు రోజుల్లో అమలు పరచబడనున్నాయి. ఈ ఆటోమాటిక్ రోడ్ సిగ్నల్స్ ఉన్న స్తంభాలు చౌరాస్తా మధ్యలోను రోడ్ల ఎడమప్రక్కల ఏర్పాటయ్యాయి వీటికి ఆకుపచ్చ, అంబర్, ఎరుపురంగు దీపాలుంటాయి ఆకుపచ్చరంగు దీపం వెలిగినప్పుడే ట్రాఫిక్ ముందుకు నడవాలి. ఈచౌరాస్తాకు కలిసే రోడ్లన్నింటికి పాదచారులు దాటేందుకు గుర్తులు వేయబడ్డాయి. శకటాలన్నీ ఆ గుర్తులకు ముందు ఆగిపోవాలి. ఆకుపచ్చలైటు ఉన్నప్పుడు పాదచారులుఆ గుర్తులమధ్యగామాత్రమేరోడ్డుదాటాలి

నేడివివరాలను ఒకపత్రికా ప్రకటన ద్వారా ట్రాఫిక్ విభాగపు డిప్యూటీ ఖాన్ తెలియజేశారు.

మోజంజాహీ మార్కెట్ చౌరాస్తాలోని ఆటోమాటిక్ రోడ్ సిగ్నల్స్ అమలు నిమిత్తం సిదంబర్ బజార్, ముక్తరంజాహీరోడ్, ముర్లీధర్ బాగ్ రోడ్లకు చెందిన మూడు గ లకు తెల్ల రంగు వేయబడింది. సైకిళ్ళు రిక్షాలతోసహా అన్నిశకటాలూ- ఎడమ ప్రక్కకు పోయే వి ఎడమగల్లీవద్ద, కుడిప్రక్కకు పోయే వి కుడిగల్లీవద్ద నేరుగా పోయేవి మధ్య గల్లీ వద్ద, ఆగాలి. ట్రాఫిక్ ను ఇలా మూడు గల్లీలకు విభజించడంవల్ల చౌరాస్తాలో ట్రాఫిక్ నిర్వహణ తేలికపరచబడుతుంది. చౌరాస్తాలోని పెద్ద ట్రాఫిక్ ఐలెండ్‌ను తొలగించివేశారు. సిగ్నల్స్ స్తంభాలకుగాను చిన్న ఐలెండ్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతా మూడు రోడ్లవద్ద ఆపబడి ఒక్కసారి ఒక్కరోడ్డు మీదుగానే పోవడానికి అనుమతించబడుతుంది. వైగా ట్రాఫిక్ ఐలెండుచుట్టు తిరగనవసరంలేదు. అంటే సిద్దంబర్ బజారు నుండి జాంబాగ్ వైపు పోయేవారు ట్రాఫిక్ ఐలెండు చుట్టానాక్కరలేదు. అలాగే జాంబాగ్ వైపునుండి ముర్లీధర్ బాగ్ వైపు, ముర్లీధర్ బాగ్ వైపునుండి ముక్తరంజాహీ రోడ్ వైపు పోయేవారుకూడా ట్రాఫిక్ ఐలెండు చుట్టుతక్కరలేదు. కానముక్తరంజాహీ రోడ్‌నుండి సిద్దంబర్ బజారు పోయే వాహనాలు మాత్రమే ట్రాఫిక్ ఐలెండ్‌ను చుట్టాలి. ఈ సమయంలో జాంబాగ్‌నుండి వచ్చే ట్రాఫిక్ ఆపబడు కాబట్టి యీ ఏర్పాటు అవసరమౌతున్నది.

ఈ ఆటోమాటిక్ రోడ్ సిగ్నల్స్ రాత్రిళ్ళు పదిగంటలనుండి ఉదయం ఆరుగంటలవరకు పని చేయవు. ఆ సమయంలో ట్రాఫిక్ సక్రమనిర్వహణకై శకటాల చోదకులు జాగ్రత్తగా మార్గం నిరాటంకంగా ఉండడమేగాని ముందుకు పోవాలి ఈసమయంలో కూడా అంబర్ లైట్లు వెలుగుతుంటాయి

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890

హైద్రాబాదు, ఏప్రిల్ 14

బంగారం 10 గ్రాం	122-00
టోలా ఫిన్ ..	122-25
సవరను	97-00
వెండి (1 కిలోగ్రాం)	222.00
వెండి చిల్లర	2-25

విద్యుచ్ఛక్తి కోత

రాష్ట్రప్రింటర్స్ అసోసియేషన్ రాయబారం

హైద్రాబాద్, ఏప్రిల్ 16

విద్యుచ్ఛక్తి సప్లయి కోతను వెనక్కు త్రిప్పుచేయాలనిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రింటర్స్ అసోసియేషన్ తరపున ఒక ప్రతినిధివర్గం విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. ఎస్. రెడ్డివద్దకు రాయబారం వెళ్ళారు. ముద్రణ పరిశ్రమకు వీలున్నంతవరకు సాయపడడానికి పరిష్కార మార్గాలాలోచించగలనని శ్రీ పి. ఎస్. రెడ్డి తెలిపారట.

కరీంనగర్ జిల్లా సమాచార కేంద్రం

మంత్రి శ్రీ పి.వి. ప్రారంభోత్సవం

కరీంనగర్, ఏప్రిల్ 16

కరీంనగర్‌లో నిన్న జిల్లా సమాచార కేంద్రానికి సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం జరిపారు. ప్రయోజనాత్మకంగా, సమర్థవంతంగా ప్రచారాన్ని [illegible] పరిమితిలేదని అది ఎల్లవేళలా కొనసాగుతూ అభివృద్ధి చెందవలసినదేనని కాగా పౌరసంబంధాల నిర్వహణ బహుముఖమైన వ్యవహారమనీ మంత్రి శ్రీ పి. వి. అన్నారు జిల్లా పౌర సంబంధాధికారి బాధ్యతలు మిక్కుటమైనవి. కవి కృషివలె ఎల్లప్పుడూ డి. పి. ఆర్ నోవరాకాష్ఠకోసం ప్రయత్నిస్తూనే ఉండాలి. సమాచార శాఖ సిబ్బంది పనులన్నీకూడా ఎప్పటికప్పుడు ప్రజాసరాలనూహించి తమంతటతామే నిర్వహించుకుపోవలసినవి. వారిపనులు నిర్దిష్టంగా ఉండవు అని మంత్రి వక్కాణించారు. సమాచార కేంద్రాల అభివృద్ధికిమంత్రి సలహాలనాహ్వానించారు.

సమాచార శాఖ ఇన్‌ఛార్జి డైరెక్టర్ శ్రీ నరసింగరావు మాస్వీ సమాచార కేంద్రాల కృషి విభాగాన్ని వివరించారు కలెక్టర్ జాఫరీకూడా ప్రసంగించారు.

కరీంనగర్ జిల్లా సమాచార కేంద్రంలో ప్రప్రథమంగా ఇండోప్రణాళికలో జిల్లా సాధించిన విజయాలు ప్రదర్శింపబడ్డాయి. జిల్లా నుండి అసెంబ్లీలో పాల్గొంటున్నవారి ప్రతినిధుల పట్టిక ఉంచబడింది. సమాచార శాఖ ప్రచురణలుకూడా ప్రదర్శించబడ్డాయి. తత్పూర్వ స్థానికలఘు పరిశ్రమలు, చేతి పరిశ్రమల వివరాలు ప్రదర్శించారు రామగుండం ధర్మల్ స్టేషన్ సమూనా విద్యుత్సౌండితమై ప్రదర్శించబడింది. ఈ కేంద్రంలో ఒక రీడింగ్ రూం కూడా ఉంది.

జాన్‌స్వాడ పంచాయతి సమితి ఉపాధ్యక్ష ఎన్నిక

నిజామాబాదు, ఏప్రిల్ 16

పిట్లం గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీ నీలకాంత నారాయణ జాన్‌స్వాడ పంచాయతి సమితి ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

ఏప్రిల్ 11 న యీ ఎన్నికై పంచాయతి సమితి సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటైంది. కోఆప్టెడ్ సభ్యులుగా శ్రీ శెట్టి నారాయణమూర్తి, శ్రీమతి రాజరత్నమ్మ ఎన్నుకోబడ్డారుకూడా.

నవ్యసాహితీ సమితి నూతన కార్యవర్గం

నవ్యసాహితీసమితి నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగి శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు ఉపాధ్యక్షుడుగా శ్రీ దాశంధి, కుమారి ఉన్నవ విజయలక్ష్మి ఎన్నికైనారు. ప్రధానకార్యదర్శిగా శ్రీ టి. వి. భద్రరాజు, కార్యదర్శిగా శ్రీ ఎ. హంబశివరావు, కోశాధికారిగా శ్రీ వి. ఎస్. ఆర్. శర్మ, బులిటిన్ ఎడిటర్‌గా శ్రీ వి. ఎస్. హరి ఎన్నికయ్యారు.



బిన్నీవారి శ్రేష్ఠమైన రెండురకాల షర్టింగులు
కాంకరర్* మరియు లస్టలిన్
QUALITY FABRICS
BINNY & CO. (MADRAS) LTD
మీదగ్గరలోనిబిన్నీవారి గుర్తుంచు కంట్రోలు ధరలకే లభ్యమౌతుంది సైదోడ్డుగం బిన్నీ వ్యాపారస్థులవద్దనే కొనండి.
LWT/BC/CL 1737

4 వ సంయుక్త వారం
అమృత్‌కళా ప్రొడక్షన్స్
ఇద్దరు కొడుకులు
(తెలుగు)
తా: రామచంద్రన్, బి. సరోజాదేవి, కన్నాంబ.
సాగర్ - హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
చిత్రా - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
రాజరాజేశ్వరి - వరంగల్
ఈస్టుఇండియా విడుదల.

12 వ వారం!
జెమినీ వారి:
ఘరానా
GEMINI'S GHARANA
దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్. సంగీతం: రవి.
తా: రాజేంద్రకుమార్, ఆషాపరేఖ్ రాజ్‌కుమార్, దేవిక, ఆగ.
జమ్‌ఖుద్ - హైద్రాబాద్.
రోజు 3 ఆటలు. 3-00, 6-15, 9-30.
మినర్వా - సికింద్రాబాద్
నేడు 2 ఆటలు: 6-15, 9-30.
—మహేశ్వరి కంపెని విడుదల.
Screen.

పాలఉత్పత్తి పోటీబహుమతులు

హైద్రాబాదు, ఏప్రిల్ 15

1960-61 లో జరుపబడిన అఖిలభారత పాల ఉత్పత్తి పోటీలో యీ దిగువవారు ఒంగోలు జాతి పశువుల నుండి పాల ఉత్పత్తిలో బహుమతులు పొందారు:

(1) శ్రీ జట్టి యెల్లమంద (గుంటూరు, 24.88 పౌన్లు పాలు, వెయ్యి రూపాయలు నగదు మెరిట్ సర్టిఫికెట్ బహుమతి). (2) శ్రీ గంటా కోటయ్య (గుంటూరు, 23.17 పౌన్లు పాలు, 6 వందల రూపాయల నగదు మెరిట్ సర్టిఫికెట్ బహుమతి.)

తెండ్లరు నోటీసు
అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజేంద్ర నగరము హిమాయత్ సాగరునకు 1962-63 సంవత్సరమునకు పశుదాణాలను సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 16-5-1962 సాయంత్రము 4-0 గం॥ వరకు తీసికొనబడును. టెండరు ఫారములు 16-5-1962 తేదీలోగా ఆఫీసు పనిచేయు దినములలో నెట్టు ఒకటికి రూ. 2/- (రెండు) నగదుగాని. మనియార్డరు ద్వారాగాని చెల్లించి ఫారము సూపరింటెండెంటు అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజేంద్ర నగర్ గారివద్ద పొందవచ్చును. ఒకరికి కొన్న ఫారములు మరియొకరికి చెల్లనేరవు.
ఆఫీసర్ ఇన్‌చార్జ్
అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్
రాజేంద్రనగర్ - హిమాయత్‌సాగర్.

ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: 'ఆలీవిల్లా', 6-3-655, సోమాజిగూడా, హైద్రాబాద్-ఎ. పి.
14 ఏప్రిల్ 1962
నోటీసు
కంపెనీ వాటాబదలాయింపు పత్రాలు, కంపెనీకి అదనపు పెట్టుబడి చెల్లింపుల దృష్ట్యా, మే 2 నుండి మే 11 వ తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసిఉంచబడుతాయని ఇందుమూలమున తెలుపబడుతున్నది.
బోర్డు అనుమతిన
ఫర్ ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్
ఏ. ఎల్. భండారి,
కార్యదర్శి.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
(అడ్రెమ సెక్షన్)
సెంట్రల్ టాక్స్ సెక్షన్, హైద్రాబాద్ (అం. ప్ర)
నెం 2904/E1/CT/32 తేది 12-4-62
ప్రకటన
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హద్దులలో ఆస్తి పన్ను అసెస్‌మెంట్ మార్పు గురించి అభ్యంతరములకొరకు 1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టపు సెక్షన్ 220లోని సబ్‌సెక్షన్ 1 ప్రకారం ప్రచురించబడియున్నది.
అసెస్‌మెంటు గురించి ఎవరికయిన ఏ విధమైన అభ్యంతరమువుండే యెడల యీ నోటీసు ప్రచురించిన తేదీనుండి 21 రోజులలోపు దిగువ సంతకము చేసినవారికి అభ్యంతరములు అందజేయవలెను.
అసెస్‌మెంటుకు సంబంధించిన పుస్తకములను ఆయా వర్కిల్ కార్యాలయములలో ఆఫీసు వేళలయందు తనిఖీ చేసుకోవచ్చును.
అభ్యంతరపు దరఖాస్తులను నిర్ణీత ఫారములోనే అందజేయవలెను. అట్టి ఫారములను దాయపఫా హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ కార్యాలయములో ఫారమునకు 12 న. పైసలు చెల్లించి పొందవచ్చును.
శాకూర్ లాల్
అసెసర్ అండ్ కలెక్టర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్